సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 20 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 120
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.సప్తమి ఉ.6.39, విశాఖ ఉ.10.39, వర్జ్యం మ.3.00 నుంచి 4.44 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.20 నుంచి 11.06 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.37 వరకు

## ఢిల్లీ నూతన సీఎంగా
# రేఖా గుప్తా!

### బీజేపీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం

- గురువారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం
- పార్టీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యేల సమావేశం
- పరిశీలకుల సూచనలతో రేఖాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాచారం
- ప్రమాణ స్వీకారానికి 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు
- ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు, అధిష్టాన పెద్దలు హాజరు
- ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొననున్న ఏపి సిఎం, డిప్యూటీ సిఎంలు
- బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి సిఎంలు హాజరయ్యే అవకాశం


6 లో

ఢిల్లీ నూతన సీఎంగా రేఖ గుప్తాను ఎంపిక చేస్తూ భారతీయ జనతా పార్టీ అనూహ్య నిర్ణయం తీసుకుంది! ఆమెను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఢిల్లీలో జరిగిన భేటీలో బీజేపీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం ఆమె ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. అధిష్టాన పరిశీలకులుగా విశంకర్ ప్రసాద్, ఓం ప్రకాశ్ ధన్‌ఖడ్ హాజరయ్యారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# ఢిల్లీకి బాబు,పవన్

- ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు
- ఈ క్రమంలో ఏపీ కేబినెట్ భేటీ వాయిదా
- నేడు పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో చర్చ?
- ఇప్పటికే కేంద్ర పెద్దలను కలిసిన కూటమి ఎంపీలు



2 లో

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు సిద్ధమయ్యారు. బుధవారం సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలోవున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం ఢిల్లీకి వచ్చేసారు ఆయన రెండు రోజుల పాటు అక్కడే ఉంటారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీ టూర్‌లో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం కానున్నారు సీఎం చంద్రబాబు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి పత్రం ఇవ్వనున్నారు. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర పెద్దలను కలిశారు ఎంపీలు, పలువురు మంత్రులు. కేంద్ర వ్యవసాయ అధికారులతో చర్చించిన రాష్ట్ర అధికారులు. మిర్చి రైతులకు శుభవార్త వస్తుందని భావిస్తున్నారు ప్రభుత్వం పెద్దలు.

## ఉగ్రవాదానికి మేము బాధితులం

- ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం హాస్యాస్పదం
- ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్



వివరాలు-6లో

# యుద్ధం మొదలు పెట్టాల్సింది కాదు

- జెలెన్‌స్కీపై భగ్గుమన్న ట్రంప్
- యుద్ధం మొదలుకావడానికి ఉక్రెయినే కారణమని ఆరోపణ
- పోరు మొదలుకావడానికి ముందే సంధి చేసుకొని ఉండాల్సింది

రష్యాతో యుద్ధానికి ఉక్రెయినే అసలు కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. దండయాత్ర మొదలు కాకముందే రష్యాతో ఒప్పందం చేసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆయన ఫ్లోరిడాలోని తన భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు.


6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## పార్టీలో కార్యకర్తే అధినేత



2 లో

- కోటి సభ్యత్వాలపై హర్షం
- అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- కార్యకర్తలకు లోకేష్ పిలుపు
- తిరుపతి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేష్

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక టీడీపీ కార్యాల యంలో కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారడం సంతోషంగా ఉందన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక


7 లో

- సమ్మక్క-సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర
- చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతర పెట్టింది పేరు
- మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత
- 30 లక్షలకుపై చిలుకు భక్తులు హాజరు
- దూరజపల్లి జాతరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్


3 లో

- అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది?
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## సబ్ స్టేషన్లు నిర్మాణ సమయంలోనే ఆపరేటర్లను నియమిస్తాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలు



విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించే సమయంలోనే ఆపరేటర్లను ఏమిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గౌరవ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్కమల్లు ని కలిసి రామగుండం ధర్మ స్టేషన్ (1800 ఎం డబ్ల్యు) జెన్కో ద్వారానే నిర్మించాలని నిర్ణయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు-3లో

## అంతా ఇంతే!




అప్పుడు సీఎం మీరేనా అని అడుగుతున్నారు సార్

## మహిళలకు రాజ్యాధికారం
# దక్కేదెప్పుడు?

- మహిళా బిల్లు పాసైనా..వివక్షతేనా?
- బీసీ మహిళలకు సబ్-కోటా కల్పించాలి
- మార్చి 18న ఢిల్లీలో సెమినార్
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



వివరాలు-7లో

# త్వరలో ఎల్ఆర్ఎస్

- రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్‌లు కొన్న పేదలకు శుభవార్త
- మార్చి 31 వరకు గడువు విధించిన ప్రభుత్వం

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది.


3 లో



3 లో

## తెలంగాణలో
# ఉప ఎన్నికలు

- మళ్లీ మనదే అధికారం
- కష్టపడి పనిచేయాలి
- స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

## నాటుసారాను
# నిర్మూలిద్దాం


7 లో

- గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి
- బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
- నాటు సారా తయారీ, వినియోగ నిర్మూలనే లక్ష్యం
- ఒంగోలులో 'నవోదయ - 2.0' ప్రారంభోత్సవంలో మంత్రులు కొల్లు రవీంద్ర, డా. స్వామి

# గ్రామీణ భారత మహోత్సవం ఆంధ్రప్రదేశ్ 2025కు పోటెత్తిన మహిళలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన గ్రామీణ భారత మహోత్సవం ఆంధ్రప్రదేశ్ 2025 ను ఈ నెల 14 న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం) తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగ్గె పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

# ఢిల్లీకి బాబు పవన్





- ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు
- ఈ క్రమంలో ఏపీ కేబినెట్ భేటీ వాయిదా
- నేడు పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో చర్చ?
- ఇప్పటికే కేంద్ర పెద్దలను కలిసిన కూటమి ఎంపీలు

అమరావతిః ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు సిద్ధమయ్యారు. బుధవారం సాయంత్రం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలోవున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం ఢిల్లీకి వచ్చేసారు ఆయన రెండు రోజుల పాటు అక్కడే ఉంటారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీ టూర్‌లో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం కానున్నారు సీఎం చంద్రబాబు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి పత్రం ఇవ్వనున్నారు. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర పెద్దలను కలిశారు ఎంపీలు, పలువురు మంత్రులు. కేంద్ర వ్యవసాయ అధికారులతో చర్చించిన రాష్ట్ర అధికారులు. మిర్చి రైతులకు శుభవార్త వస్తుందని భావిస్తున్నారు ప్రభుత్వం పెద్దలు. ఈ క్రమంలో గురువారం జరగాల్సిన ఏపీ కేబినెట్ భేటీ వాయిదా పడినట్టు సచివాలయం వర్గాలు చెబుతున్నాయి. గురువారం రామ్ లీలా మైదాన్ వేదికగా ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు ఇదివరకే ఆహ్వానం పంపింది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం, జనసేన, ఎన్సీపీ, శివసేన, ఎల్జేపీ పార్టీలతోపాటు మరికొందరు ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇందులో పాల్గొననున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు, ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్ ముఖ్యమంత్రులు దీనికి హాజరు కానున్నారు. బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్, ఎంపీ హేమామాలిని, కిరణ్ ఖేర్ హాజరు అవుతున్నట్లు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కొత్త సీఎం ప్రమాణ స్వీకారం జరగనుంది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కొత్త ముఖ్యమంత్రి చేత ప్రమాణం చేయించనున్నారు. రాంలీలా మైదానంలో సుమారు 30వేల మంది కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు చేశారు. మూడు పెద్ద స్టేజీలను రెడీ చేశారు. ప్రధాన స్టేజి మీద ప్రధానమంత్రి, హోంమంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ ముఖ్యమంత్రి ఉంటారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను కైవసం చేసుకుంది. ఆప్ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైన విషయం తెల్సిందే.

## విజయవాడ జిజిహెచ్‌లో ఆరోగ్య మంత్రి
# ఆకస్మిక తనిఖీ



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి. రాష్ట్ర ఆరోగ్య,వైద్య శాఖా మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ బుధవారం నాడు విజయవాడలోని ప్రభుత్వ సర్వజనా సుపత్రి (జిజిహెచ్) లో ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యంత గోపనీయత పాటిస్తూ ఆసుపత్రికి చేరుకున్న తర్వాత జిజిహెచ్లను పర్యవేక్షించే డి.యమ్.ఇ విభాగం ఉన్నతాధికారులను పిలుపించుకున్నారు.మూడున్నర గంటల పాటు సాగిన తనిఖీలో మంత్రి ఆసుపత్రిలో పలు విభాగాలు, వార్డులను సందర్శించి పరిశుభ్రత, డాక్టర్ల హాజరు, రోగులకు మందుల వితరణ, వైద్య సేవలకు సంబంధించి వివిధ అంశాలను పరిశీలించారు.రోగుల అభిప్రాయాలు కూడా తెలుసుకున్నారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ , ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, ఎముకల విభాగం, ఇ.యన్.టి, కార్డియాలాజీ సంబంధించి ఓ.పి సేవలందించే కౌంటర్లకు వెళ్ళి అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ల హాజరును మంత్రి పరిశీలించారు. సీనియర్ డాక్టర్లు ఓ.పి సేవలు అందించడం లేదన్న వార్తల నేపథ్యంలో ఓ.పి కేంద్రాలలో లేని ముగ్గురు ప్రొఫెసర్లు / విభాగాధిపతులు సంబంధిత వార్డుల్లో విధుల్లో ఉన్నారని మంత్రి నిర్ధారించుకున్నారు. ఓ.పి కేంద్రాల ముందు వేచివున్న పలువురు రోగులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ సంభాషించి ఓ.పి రిజిస్ట్రేషన్, డాక్టర్ల సంప్రదింపులకు తీసుకుంటున్న సమయాన్ని గురించి ఆయన విచారించారు. 15 నిమిషాల్లో ఓ.పి రిజిస్ట్రేషన్ జరుగుతోందని, తదనంతరం డాక్టర్లను తక్కువ సమయంలోనే కలుస్తున్నామని రోగులు వివరించారు. సంప్రదింపులప్పుడు డాక్టర్ల ప్రవర్తనపై కూడా మంత్రి వాకబు చేయగా సానుకూల అభిప్రాయాలు వెల్లడైనాయి. అనంతరం దినవారీగా సగటున విజయవాడ జిజిహెచ్ కు 2500 మందికి పైగా రోగులు వస్తున్నారని తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ఓ.పి రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్దకు వెళ్ళి పరిస్థితిని గమనించారు. అక్కడ బారులు తీరిన రోగులతో మాట్లాడి ఓ.పి రిజిస్ట్రేషన్ కు తీసుకుంటున్న సమయం గురించి విచారించారు. 10-15 నిమిషాల్లోనే ఓ.పి రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు రోగులు మంత్రికి తెలిపారు. ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో రోగులకు అందించే ఆహార నాణ్యత విషయంపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో విజయవాడ జిజిహెచ్లో రోగులకు అందించడానికి సిద్దంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూసారు. ప్రతి రోగికి రోజుకి 2,417 కిలో కేలరీలు అందించే ఆహారాన్ని ఇస్తున్నట్లు డైటీషియన్ మంత్రికి వివరించారు. అనంతరం ఫార్మసీకి వెళ్ళి రోగులకు మందులు అందించడానికి నిర్వహించబడుతున్న కౌంటర్ల సంఖ్య, మందుల లభ్యతపై ఫార్మసిస్టు, రోగుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థల లభ్యత మేరకు అదనంగా మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జి.బి.యస్ రోగిని మంత్రి సత్య కుమార్ యాదవ్ పరామర్శించి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీ పర్యటన సందర్భంగా రోగులను తరలించే స్ట్రెచర్లు ,చక్రాల కుర్చీలను రోగుల సహాయకులే తీసుకుపోవటాన్ని గమనించిన మంత్రి ఆ పరిస్థితికి కారణాలను గురించి విచారించారు. రోగులకు అట్టి సేవలందించే యమ్.యన్.ఓలు, యఫ్.యన్.ఓల కొరత తీవ్రంగా ఉందని సూపరింటెండెంట్ తెలపగా తగు చర్యలు వెంటనే తీసుకోవాలని డి.యమ్.ఇ అధికారులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు. తమ పర్యటన సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత బాగానే ఉండటాన్ని గమనించిన మంత్రి.. రోగులు వినియోగించే కొన్ని స్నానాల గదులు, మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయి ఉండటాన్ని గమనించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ అలాంటి విషయాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆసుపత్రి అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం విజయవాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వి.రావు, విభాగాధిపతులు,సిద్దార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్,ఎడిషనల్ డి.యమ్.ఇ డాక్టర్ వెంకటేశ్వరరావు లతో వివిధ అంశాలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సమీక్షించారు.




# పార్టీలో కార్యకర్తే అధినేత

- కోటి సభ్యత్వాలపై హర్షం
- అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- కార్యకర్తలకు లోకేష్ పిలుపు
- తిరుపతి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఈరోజు (బుధవారం) స్థానిక టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ అవుతానన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

**పనిచేసే వారిని ప్రోత్సహిస్తా..**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్కడి క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడుతున్నట్లు చెప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు తన పర్యటనలో కార్యకర్తలు, నేతలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకువచ్చామని, గతంలో తాను పాదయాత్ర చేసినప్పుడు.. చాలా మంది కార్యకర్తలు తనను కలిసి వారి సమస్యలు చెప్పారని అన్నారు. పార్టీలో సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తామన్నారు. పనిచేసే వారిని ప్రోత్సహిమన్నారు. పార్టీ లేకపోతే ఎవరూ లేమనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

**కార్యకర్తలకు అండగా నిలబడాలి**

ఎన్నికల్లో గెలిచాక, తిరుగులేదనే ధోరణి సరికాదని మంత్రి లోకేష్ హెచ్చరించారు. తాను 91వేల మెజార్టీతో గెలిచానని, ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నానని అన్నారు. గత ఐదేళ్లలో అనేక కష్టాలు ఎదుర్కొన్నామని, అక్రమ కేసులు పెట్టారని, లాఠీఛార్జీ చేశారని, అవన్నీ మర్చిపోకూడదన్నారు. తిరుపతిలో పార్టీని బలోపేతం చేసేందుకు అందరం కష్టపడాలని, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఎవరు పనిచేశారో తెలుసుకుని వారికే పదవులు ఇస్తామన్నారు. త్వరలోనే కొత్త వ్యవస్థ తీసుకొస్తున్నామని జాతీయ అధ్యక్షుడి నుంచి బూత్ ఇంఛార్జ్, బూత్ కమిటీ సభ్యుల వరకు అందరూ కుటుంబ సాధికార సారథిలో(కేఎస్ఎస్) నమోదు కావాల్సి ఉంటుందన్నారు.పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత పార్టీ పదవి కావాలన్నా, నామినేటెడ్ పోస్టు కావాలన్నా కేఎస్ఎస్ లో ఉండాలన్నారు. కేఎస్ఎస్ కార్యక్రమం తర్వాత క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జిలను నియమిస్తామన్నారు. అనంతరం గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, పట్టణ కమిటీలు నియమించడం జరుగుతుంది. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

**వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి :** వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు. టీడీపీ హయాంలోనే పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది. జగన్ రెడ్డికి వెయ్యి పెంచడానికి నాలుగున్నరేళ్లు పట్టిందన్నారు. వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు, వికలాంగ పెన్షన్ రూ.6 వేలు, పూర్తి వికలాంగులకు రూ.15 వేలు పెన్షన్ అందిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఏప్రిల్, మే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని చంద్రబాబు చెప్పారని అన్నారు. జగన్ రెడ్డి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైంది? సీపీఎస్ రద్దు చేస్తామన్నారు, ఏమైంది? ఆయన ప్రశ్నించారు. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. జగన్ అప్పులు చేసి దిగిపోయారని, అయినప్పటికీ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, టీఏ, డీఏ బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. ప్రజలను, టీడీపీ నేతలను వైసీపీ నాయకులు ఇబ్బంది పెట్టారని వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తామన్నారు.

**కోటి మంది పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు :** పార్టీనే అందరికి సుప్రీం అని, పార్టీ లేకపోతే యువగళం లేదని, తాను లేనని లోకేష్ అన్నారు. ఏ నియోజకవర్గానికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశమవుతానని, క్లస్టర్, యూనిట్, బూత్ లను బలోపేతం చేయాలని అన్నారు. కార్యకర్తలకు ఏ పార్టీ చేయని విధంగా ప్రమాద బీమా రూ.5 లక్షలు చేశామని, త్వరలో కార్యకర్తల ఆరోగ్యానికి సంబంధించి కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కార్యకర్తల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందు పార్టీ కేంద్ర కార్యాలయంలో కేరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేస్తా మన్నారు. తనకు అక్కా చెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు లేరని, కానీ పార్టీ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చిందన్నారు. అనంతరం తిరుపతి కార్పొరేటర్లతో మంత్రి సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## తెలంగాణకు రూ.231.75 కోట్లు విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోని 5 రాష్ట్రాలకు విపత్తు, వరద సాయం కింద నిధులను విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. ఏపీ, తెలంగాణ, నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల ఫండ్స్ రిలీజ్ చేసింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి కమిటీ మీటింగ్‌లో ఈ నిధుల విడుదలకు ఆమోదం లభించింది. 2024లో వరదలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫాను కారణంగా ప్రభావితమైన రాష్ట్రాలకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం అదనంగా రాష్ట్రాలకు ఈ నిధులను అందజేస్తోంది.ఐదు రాష్ట్రాలకు విడుదల చేసిన రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ.288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ. 170.99 కోట్లు కేటాయించింది. కాగా, 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణించిన విషయం తెలిసిందే. వరద నీరు ఉప్పొంగి ఏపీలో బుడమేరు వాగు, తెలంగాణలో మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా.. వందల సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. వరదల్లో సర్వస్వం కోల్పోయి నిస్సాహయ స్థితిలో రోడ్డున పడ్డారు. దీంతో వరద బాధితులను ప్రభుత్వాలు ఆదుకున్నాయి. వరదల ధాటికి రోడ్లుకు కొట్టుకుపోవడం, కాలువలు తెగిపోవడంతో ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లింది. దీంతో వరదలతో అతలాకుతలమైన రాష్ట్రాన్ని ఆదుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. వరదల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపగా.. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

# మిర్చి రైతులకు లబ్దిచేకూర్చేందుకే ఎం.ఎస్.పి.ని ఖరారు చేయలేదు

- మిర్చి రైతులకు లబ్దిచేకూర్చేందుకే ముఖ్యమంత్రి డిల్లీ వెళుతున్నారు
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : బహిరంగ మార్కెట్ లో మిర్చికి డిమాండు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు నష్టపోతారు అనే ఉద్దేశ్యంతో మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడం వల్ల మిర్చి ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల మిర్చి రేటు తగ్గిందన్నారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగాలేకపోవడం వల్ల మళ్లీ ఆదేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఫలితంగా మిర్చి ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పటి వరకూ మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని మంత్రి తెలిపారు. లాభదాయకత ను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదావు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు. రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేడు డిల్లీ వెళుతున్నారన్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్రాయడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల బృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/- లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదావు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఒక్క పైసాకూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ / స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదావు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. 2020 జనవరి మాసంలో బహిరంగ మార్కెట్ లో మిర్చి ధర దాదావు రూ.12,000/- ల వరకూ ఉంటే అదే సమయంలో గత ప్రభుత్వం మిర్చికి రూ.7,000/- కనీస మద్దతు ధరను ప్రకటించి రైతులకు పూర్తి స్థాయిలో నష్టాన్ని కలిగించిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు. ఆ సమయంలో కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ క్రింద ఒక్క పైసాకూడా అప్పటి ముఖ్యమంత్రి ప్రకటించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2017 లో దాదావు రూ.138 కోట్ల మేర మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కేటాయించి రైతులను పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా వచ్చే బడ్జెట్ లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ను పెద్ద ఎత్తున ప్రతిపాదించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు మరియు రైతు బజార్ల సి.ఇ.ఓ. విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తిరుపతి ఆసుపత్రి తనిఖీ సందర్భంగా
# మంత్రి సుభాష్ ప్రకటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకొంటున్నట్టు రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు,బీమా వైద్య సేవల శాఖ మంత్రి శ్రీ. వాసంశెట్టి. సుభాష్ ప్రకటించారు. ఆయన బుధవారం మధ్యాహ్నం తిరుపతి కార్మిక రాజ్య బీమా (ఈ. ఎస్. ఐ )ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అవుట్ పేషెంట్ బ్లాక్, అత్యవసర విభాగం, ఓ. పి. రిజిస్ట్రేషన్ విభాగం, ఇతర విభాగాలను తనిఖీ చేశారు. గత సంవత్సరం నవంబర్ లో ఆసుపత్రి సందర్శన కు వచ్చినప్పుడు వున్న అవుట్ పేషెంట్స్ నమోదు సంఖ్య 150 నుండి ప్రస్తుతం 350 వరకు పెరగడం పై,అలాగే, ఇన్ పేషెంట్స్ అడ్మిషన్స్ సంఖ్య 30 నుండి 53 వరకు పెరగడం పై కూడా సంతృప్తి వ్యక్త పరిచారు. అలాగే పేషెంట్స్ కు గత 5 ఏళ్లుగా సక్రమంగా లేని ల్యాబ్ కిట్స్, రీ ఏజెంట్స్, ఇతర పరికరాలను సుమారు 5 లక్షల తన సొంత ఖర్చుతో సమ కూర్చడం పై, ఇతర సేవలు సమకూరడంపై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు ను అభినందిస్తూ దుస్సాలువతో సన్మానం చేశారు. రాష్ట్రము లోని ఇతర ఆసుపత్రి లు, డిస్పెన్సరీ లు తిరుపతి ఆసుపత్రి ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రము లో సిబ్బంది పనిచేస్తూ కార్మికులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి వాసంశెట్టి. సుభాష్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.గత ఆరు సంవత్సరాలకు పైగా రాయలసీమ, నెల్లూరు లాంటి జిల్లాల ఈ. ఎస్. ఐ. కార్మికులకు అందని ద్రాక్ష గా వున్న తిరుపతి స్విమ్స్ () ఆసుపత్రి సెకండరీ, టెరిషరీ రేఫరల్ వైద్య సేవలు.. మరి కొన్ని రోజుల్లో అందుబాటులోకి రానున్నాయని మంత్రి పేర్కొంటూ, ఇందుకు ప్రత్యేక కృషి చేసిన రాష్ట్ర బీమా వైద్య శాఖ డైరెక్టర్ వి. ఆంజినేయులు, ఈ. ఎస్. ఐ. కార్పొరేషన్ సంస్థ విజయవాడ రీజినల్ డైరెక్టర్ , తిరుపతి ప్రాంతీయ అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్నీ ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి లలో కార్మికులకు మెరుగైన ల్యాబ్ సర్వీస్ లు, ఇన్ పేషెంట్స్ సేవలు అందించేందుకు అన్నీ చర్యలు తీసుకొంటున్నట్టు మంత్రి సుభాష్ పేర్కొన్నారు. అలాగే, రాష్ట్ర బీమా వైద్య శాఖ లో గత 15 ఏళ్లుగా భర్తీ కి నోచుకోని నర్సింగ్, పారా మెడికల్ పోస్టుల భర్తీ కి చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన చెప్పారు.

# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం



- జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామని తెలిపిన మంత్రి
- అద్భుత ప్రకృతి రమణీయతకు చిరునామ ఆంధ్రప్రదేశ్ అని తెలుపుతూ రాష్ట్ర సందర్శనకు రావాలని ఇన్వెస్టర్లను కోరిన మంత్రి దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, సమగ్ర పర్యాటకాభివృద్ధే లక్ష్యంగా రానున్న ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 (ఎస్ఏటీటీఈ) వేదికగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తనదైన శైలిలో ప్రసంగించి ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నారు. పెట్టుబడిదారులకు మంత్రి దుర్గేష్ భరోసా కల్పించారు. పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తింపజేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీలో పర్యాటకాభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 2024-29 తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరవున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన తదితర విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. అందమైన దృశ్య కావ్యానికి ప్రతీకగా నిలిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకించి పర్యాటక రంగంలో విస్తృతమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని వివరించి ఇన్వెస్టర్లు, టూర్ ఆపరేటర్లు, ట్రావెలర్స్, ఔత్సాహికులను ఆహ్వానించారు. రాష్ట్రం లో పర్యాటక అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు, వనరులున్న నేపథ్యంలో వాటన్నింటిని సమర్థవంతంగా వినియోగించుకొని పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రపథాన నిలుపుతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకాన్ని, పర్యావరణాన్ని సమ్మిళితం చేసి యువతకు ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుస్థిర, సమగ్ర పర్యాటకాభివృద్ధిలో భాగంగా పర్యాటకులకు విభిన్న పర్యాటక అనుభవాలను కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఒకే తరహా పర్యాటకాభివృద్ధి కాకుండా జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, రూరల్, ఫిల్మ్ టూరిజంలను వృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. బాధ్యతాయుతమైన పర్యాటక పద్ధతులను అవలంభించాలని నిర్ణయించామన్నారు. హబ్ అండ్ స్పోక్ విధానంలో యాంకర్ హబ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**పర్యాటకుల భద్రత తమ బాధ్యత: మంత్రి దుర్గేష్ :** పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ పర్యాటక రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఏపీకి దార్శనికత, ముందుచూపు, అత్యంత అనుభవం కలిగిన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువత సాధికారత కోసం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని వివరించారు. వీరిద్దరూ ఆర్థిక, మౌలిక వసతుల పురోభివృద్ధికి, ఉపాధి కల్పనకు కట్టుబడి సుస్థిర పర్యావరణ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సహకారం, సమన్వయం అవసరమని మంత్రి దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యాటక రంగంలో అవకాశాలు అపారంగా ఉన్నాయని పెట్టుబడులకు ఇదే సరైన సమయమని తెలుపుతూ జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. అదే విధంగా అద్భుత ప్రకృతి రమణీయతకు చిరునామ అయిన ఆంధ్రప్రదేశ్ ను సందర్శించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కోరారు.



# రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు

● మళ్లీ మనదే అధికారం.. ● కష్టపడి పనిచేయాలి ● స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి : బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా జరిగిన బీఆర్ఎస్ (భారతీయ రాష్ట్ర సమితి) నేతల విస్తృతస్థాయి సమావేశంలో కమ్యూనిస్టులపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులు అధికార పార్టీతో అనుసంధానమై, ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను విస్మరించి కాంగ్రెస్సు తొత్తులుగా మారిపోయారని ఆరోపించారు. అంతేకాదు ఈ సమావేశంలో కేసీఆర్, తెలుగుదేశం పార్టీ ప్రస్తావన గురించి కూడా మాట్లాడారు. ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) వంటి కష్టపడ్డాలను వివరించారు. టీడీపీ ఎన్టీఆర్ కాలంలో ఉన్న పరిస్థితులను గుర్తుచేశారు. బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సీఎంపై ప్రజల్లో ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకోలేదని ఎద్దేవా చేశారు. ఇంకా ఏం అన్నారనే విషయాలను ఇక్కడ చూద్దాం. ఈ క్రమంలోనే ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి పాలనపై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్న విధానంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సీఎంపై ఇంత తొందరగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందనుకోలేదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం ప్రతి సంవత్సరం పెరుగుతుందని చెప్పారు. కానీ ప్రస్తుతం మాత్రం ప్రభుత్వంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని ఆరోపించారు. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో ఆయన యువ నేతలకు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో త్వరలో ఉపఎన్నికలు వస్తాయని, అందుకు సంబంధించిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. మళ్లీ మనదే అధికారమని, మీరే ఎమ్మెల్యేలు అవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేసీఆర్, టీడీపీ పార్టీ ప్రస్తావన, కష్టపడ్డాలు, ఎన్టీఆర్ కాలం గురించి వివరిస్తూ, ప్రజల మద్దతు పొందేందుకు పార్టీ కార్యకర్తలను ప్రోత్సహించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠతను పెంచాయని చెప్పవచ్చు. ముఖ్యంగా కమ్యూనిస్టులపై చేసిన విమర్శలు, టీడీపీ ప్రస్తావనతోపాటు సీఎంపై వ్యతిరేకత అంశం వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్గా మారాయి.

## సబ్ స్టేషన్ల నిర్మాణ సమయంలోనే ఆపరేటర్లను నియమిస్తాం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

● ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించే సమయంలోనే ఆపరేటర్లను ఏమిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గౌరవ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్కమల్లు ని కలిసి రామగుండం థర్మల్ స్టేషన్ (1800 ఏం డబ్ల్యు) జెన్కో ద్వారానే నిర్మించాలని నిర్ణయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ విద్యుత్ సంస్థల ఉద్యోగుల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈరోజు విద్యుత్ డిమాండ్ 16 వేలకు చేరిన నిరంతరంగా అన్ని రంగాలకు విద్యుత్ అందిస్తున్నందుకు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఉన్న 1999 నుండి 2004 వరకు నియామకమైన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాలు కొనసాగించాలని కోరుతూ వినతి పత్రం డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కు అందజేయడం జరిగింది. అలాగే అన్ని కంపెనీలు ఉద్యోగ నియమకాలు చేపట్టాలని, సబ్ స్టేషన్ కట్టేటప్పుడే సబ్ స్టేషన్ ఆపరేటర్లను నియమించాలని, సంస్థల్లో ఖాళీగా ఉన్న మరియు పదవి విరమణ పొందిన ఖాళీలలో ప్రమోషన్ ఇవ్వాలని, జెన్కోలో ప్రమోషన్లు పొందిన ఇంజనీర్లకు పోస్టింగ్లు ఇవ్వాలని, ఆర్టిజన్ల సమస్య పరిష్కరించాలని కోరారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ను కలిసిన వారిలో కో-చైర్మన్ శ్రీధర్, కో కన్వీనర్ బీసీ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ కుమార్, వజీర్, తులసి నాగరాణి, తాజుద్దీన్ బాబా, సదానందం, నరేష్ పాల్గొన్నారు.

# నెల రోజుల్లో సీతారామ ప్రాజెక్ట్కు అనుమతి

● మేడిగడ్డ పై త్వరలోనే ఎన్.డి.ఎస్ నివేదిక ● నివేదిక అనంతరం తదుపరి చర్యలపై సిఫారసు ● తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి ● అంతర్ రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి ● పరిశీలనలో తెలంగాణ ప్రాజెక్టుల నిర్మాణాలకు 0% వడ్డీతో 50 ఏళ్ల వ్యవధితో కేంద్రం రుణాలు ● రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్ లో రెండో రోజు కొనసాగిన జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సు ● కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ తో మంత్రి ఉత్తమ్ భేటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీతారామ ప్రాజెక్టు కు నెల రోజుల్లో అనుమతులు క్లియర్ కానున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాజస్థాన్ లో మంగళవారం, బుధవారం జరుగుతున్న జాతీయ నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. రెండో రోజు సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్, ఆ శాఖా కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ ఎదుర్కొంటున్న అంతర్ రాష్ట్ర వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లన్నింటికీ క్లియరెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు 0%వడ్డీతో 50 సంవత్సరాల వేసులు బాటుతో రుణాలు అందించే అంశాన్ని కేంద్రం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. అంతే గాకుండా మేడిగడ్డ పై ఎన్.డి.ఎస్.ఏ నివేదికను నెలాఖరులోగా అందించి తదుపరి చర్యలకు సిఫారసు చేసేందుకు కేంద్రం సన్నద్ధమౌతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రబీ సీజన్లో అధిక నీటిని అక్రమంగా వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పూర్వ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను కాపాడేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా, కేంద్ర మంత్రి పాటిల్, నీటి పంపిణీ సమానంగా ఉండేలా, అనధికారిక నీటి వాడకాన్ని నిరోధించే చర్యలు తక్షణమే తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి శ్రీశైలం, నాగార్జునసాగర్ ఆనకట్టల్లో, అలాగే కృష్ణానదిలోని మొత్తం 35 ప్రాంతాల్లో టెలిమెట్రీ వ్యవస్థలను అమలు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని రియల్-టైమ్లో గమనించేందుకు, కేటాయించిన వాటాను పాటించేలా చేయడంలో ఉపయోగపడతాయన్నారు.

దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నీటి మానిటరింగ్ మెరుగుపరచే వ్యవస్థల ప్రాముఖ్యతను అంగీకరించారు. అనుమతులు త్వరగా మంజూరు చేయడం, నిధులు అందుబాటులో ఉండేలా చేయడం అవసరమని పేర్కొంటూ..



పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ఐఎస్), సీతారామ సాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. పిఆర్ఎల్ఐఎస్ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కార్యదర్శి ముఖర్జీ, తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి సున్నా శాతం వడ్డీతో 50 ఏళ్ల రుణ విధానంలో నిధుల అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. మూసీ నది శుద్ధి, పునరుద్ధరణ, అలాగే గోదావరి-మూసీ లింక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కింద నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిర్వహిస్తున్న మేడిగడ్డ ప్రాజెక్ట్ పతనంపై విచారణ ఒక సంవత్సరంగా కొనసాగుతుండగా, తక్షణమే నివేదికను విడుదల చేసి, తదుపరి చర్యల కోసం సిఫార్సులు అందించాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతంగా జరగాలని రెండు రోజుల పాటు రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్ లో జరిగిన రెండు రోజుల జాతీయ నీటిపారుదల శాఖామంత్రుల సదస్సు ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## గగన్ చంద్రకు గవర్నర్ బండారు అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ జిల్లా, బల్మూరు మండల కేంద్రానికి చెందిన 14 ఏళ్ల విద్యార్థి గగన్ చంద్ర అవసరమైనప్పుడు సౌరశక్తి, బ్యాటరీ మరియు పెట్రోల్తో నడపగల హైబ్రిడ్ త్రీ-ఇన్-వన్ సైకిల్ను రూపొందించి జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్లో గుర్తింపు పొందడం పై హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ టెలిఫోన్ ద్వారా మాట్లాడి ఆ విద్యార్థి ని అభినందించడం జరిగింది. గగన్ చంద్ర ఆవిష్కరణతో బైక్ ఎటువంటి ఖర్చు లేకుండా బ్యాటరీ శక్తితో 35 కి.మీ వరకు ప్రయాణించడానికి వీలు కల్పిస్తుందని మరియు సౌరశక్తి సహాయంతో, ఇది రోజంతా పనిచేయగలదని, అతనికి అండదండగాఉండి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులు, గురువులను కూడా దత్తాత్రేయ ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

# బెయిల్ పిటిషన్లపై విచారించండి

**ఫోన్ట్యాపింగ్ కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ నాయకుడు చక్రధర్గౌడ్కు సంబంధించిన రెండో ఫోన్ట్యాపింగ్ కేసులో ఏ4, ఏ5గా ఉన్న తౌడువునూరి సంతోష్కుమార్, బండి పరశురాములు బెయిల్ పిటిషన్లపై వేగంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని నాంపల్లి కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ కేసులో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పంజాగుట్ట పోలీసులు తమను వేధిస్తున్నారంటూ వారు చేసిన ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలు ఇచ్చింది. వారు సమర్పించిన లంచ్మోషన్ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ బీ విజయ్సేన్రెడ్డి ధర్మాసనం ట్రయల్ కోర్టుకు ఈ ఆదేశాలు ఇచ్చింది.

# టిడిపి పూర్వవైభవానికి కృషి

**పార్టీ కోసం పనిచేసే వారికే గుర్తింపు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదుపై విశ్లేషణ పార్టీ పటిష్టతకై వివిధ కమిటీల నియామకంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించిన రాష్ట్ర నాయకులు. తీవ్ర ఆటుపోటులను ఎదుర్కొంటూ, పార్టీ పునర్వైభవం కొరకు శ్రమిస్తూ సభ్యత్వ నమోదులో కీలక భాగస్వామ్యం వహించిన పలువురిని పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు అరవింద్ కుమార్ గౌడ్ లు సత్కరించారు. గతంలో పలువురు శాసన సభ్యులు ఉన్నప్పటికన్నా ఇప్పుడు సభ్యత్వ నమోదు చురుకుగా, స్వచ్ఛందంగా జరిగిందని, పునరుద్దరణ కన్నా నూతన సభ్యత్వం తీసుకున్న వారు ఎక్కువగా ఉన్నారు అని వివరిస్తూ... ఇది మన మీద బాధ్యత పెంచిందని, పార్టీ పునర్వైభవం కొరకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని పెద్దలు వివరించడం జరిగింది. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టత కొరకు కార్యాచరణ మొదలయిందని, పార్టీ సిద్ధాంతాలు- విలువలు పాటిస్తూ, పార్టీ కోసం పనిచేసే వారికే తగిన గుర్తింపు లభిస్తుందని పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశం తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెజెండ్ల కిషోర్ బాబు, సామా భూపాల్ రెడ్డి, నల్లూరి దుర్గాప్రసాద్, బంటు వెంకటేశ్వర్లు, టీజీ కె మూర్తి, రాజు నాయక్ పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ZCTO, ఛార్మినార్ జోన్, 'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.19/ZCTO/CRZ/GHMC/2024-25, తేది: 19-02-2025
పని పేరు: చార్మినార్ జోన్, GHMCలో రంజాన్ పండుగ 2025 దృష్ట్యా కార్మికులు, స్కావెంజర్లు, సూపర్వైజర్లు, ట్యాంకర్, మినీ వాటర్ సిప్పర్ (కార్మికులతో) మరియు బ్లాక్ పాలిథిన్ కవర్లు (120 మైక్రాన్లు) నిమగ్నం చేయడం. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 69.35 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం** : 20-02-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి 24-02-2025 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ జి. హరి కిషోర్, ZCTO, CRZ హైదరాబాద్, ఫోన్ నెం. 9849906768. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. **గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.**
DIPR.RO.No.10425-PP/CL/Advt/1/2024-25 , Dt: 19-02-2025 సం/- ZCTO, CRZ GHMC

# త్వరలో ఎల్ఆర్ఎస్

● రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్లు

● మార్చి 31 వరకు గడువు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్

**అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు**

● 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది? ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ గారికి, 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుంది. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ గారి సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ గారు తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కోక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ గారు తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉంది.

## తెలంగాణలో మిస్ వరల్డ్ అందాల పోటీలు.!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు వేదిక కానున్నది తెలంగాణ. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ లో చెయ్యాలని నిర్ణయించుకున్నారు నిర్వాహకులు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప వేదిక. ఈ అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకున్నారు. దాదావు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేకు హైదరాబాద్లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకుబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తెలుస్తుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయం. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టింది. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారసత్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఈ సందర్భంగా అధికారిక ప్రకటన చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్

# చీకటి ఒప్పందం

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో ప్రతిని: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కామారెడ్డి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడానికి, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయి అని అనినారు. పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్, బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇస్తుందని ఆరోపించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకోవడం బీజేపీ పార్టీకి పరిపాటిగా మారిందని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు.. కాంగ్రెస్పై అసత్య ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఆ రెండు పార్టీల కుట్రలను తిప్పికొట్టి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. బీఆర్ఎస్ పదేళ్లలో 50 వేల ఉద్యోగాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇస్తున్నాం..అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వంతో చర్చించి పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తారు. విద్యావేత్తగా నరేందర్ రెడ్డికి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలపై అవగాహన ఉంది.. బీజేపీ అభ్యర్థికి ఇక్కడి పట్టభద్రుల సమస్యలపై అవగాహన లేదు అని టీపీసీసీ చీఫ్ మాట్లాడారు. బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాహుల్ గాంధీ ఆశయం మేరకు కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీల కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ పరిధిలోని నలుగురు బీజేపీ ఎంపీలు ఉండి.. బడ్జెట్లో రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా.. అని విమర్శించారు. బడ్జెట్లో రూపాయ తీసుకుని రాని బీజేపీ ఎంపీలను నిలదీయాలని ఆయన కోరారు.

## 60 కోట్లతో దుస్తుల తయారీ కేంద్రం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో టెక్స్టైల్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. బుధవారం సచివాలయంలో టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు జౌళిశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి, రాజన్న సిరిసిల్లా జిల్లాలోని పెద్దూరులో రూ. 60 కోట్లతో చేపట్టిన దుస్తుల తయారి యూనిట్ నిర్మాణ పనుల ప్రగతిని వివరించారు. అమెరికాలోని ప్రముఖ బ్రాండ్స్ రిటైలర్ల తో తదితర సంస్థలతో తమ సంస్థ దీర్ఘకాల వ్యాపార సంబంధాలను కలిగి ఉందని, సంస్థ ప్రారంభమైన మూడేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం నుండి ఎగుమతి హౌస్ గుర్తింపును పొందిందని కంపెనీ ప్రతినిధులు మంత్రివర్యులకు తెలిపారు. ప్రస్తుతం పెద్దూరులో చేపట్టిన యూనిట్ నుండి దుస్తుల ఉత్పత్తి ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, ఈ దుస్తుల తయారి యూనిట్ స్థాపన ద్వారా దాదావు 2,000 మంది స్థానికులకు ఉద్యోగాలు, అందులో ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పించనుందని, ఈ యూనిట్ ప్రతి సంవత్సరం సుమారుగా 70 లక్షల పురుషులు, స్త్రీలు, పిల్లలకు కావాల్సిన దుస్తులను తయారుచేసే సామార్థ్యం కలిగి ఉందని మరియు ప్రతి సంవత్సరం 270 కోట్ల విలువైన దుస్తులు ఎగుమతులు చేయడానికి కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రిగారికి తెలియజేశారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427
దిగువ శాఖలనుండి 31.03.2024 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2024 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 06.03.2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.
**ADILABAD DISTRICT - ADILABAD-NEW BUS STAND ROAD:** 3952000409, 3952000431, 3952000438, 3952000472, 3952000478, 3952000480, 3952000493, 3952000546, 3952000552, 3952000556, 3952000568, 3952000584, 3952000587, 3952000608, 3952000615, 3952000628, 3952000633, 3952000635, 3952000638, 3952000647, 3952000658, 3952000686, 3952000688, 3952000699, 3952000701, 3952000711, 3952000721, 3952000730, 3952000731, 395200602, 395200654, 395200718, 395200729, 395200733, 395200745, 395200746, 395200769, 395200786, 395200806, 395200808, 395200813, 395200838, 395200851, 395200862, 395200889, 395200913, 395200915, 395200919, 395200924, 395200945, 395200948, F15332, F15348, F15366, F15407, F15453, F15520, F15688, F15700, F15754, F15775, F17597. **BHAINSA-ADILABAD:** 395600739, 395600743, 395600751, 395600756, 395600789, 395600791, 395600796, 395600798, 395600801, 395600806, 395600817, 395600819, 395600845, 395600870, 395600871, 395600879, 395600889, 395600895, 395600907, 395600921, 395600922, 395600927, 395600931, 395600932, 395600940, 395600943, 395600945, 395600946, 395600951, 395600955, 395600957, 395600966, 395600968, 395600970, 395600976, 395600991, 395600997, 395601002, 395601005, 395601006, 395601008, 395601011, 395601015, 395601016, 395601017, 395601021, 395601022, 395601028, 395601036, 395601038, 395601039, 395601045, 395601064, 395601066, 395601079, 395601081, 395601085, 395601086, 395601091, 395601097, 395601098, 395601100, 395601103, 395601106, 395601108, 395601111, 395601121, 395601122, 395601128, 395601130, 395601132, 395601133, 395601134, 395601143, 395601169, 395601173, 395601180, 395601182, 395601183, 395601195, 395601197, 395601198, 395601199, 395601203, 395601208, 395601212, 395601219, 395601225, 395601226, 395601227, 395601229. **ECHODA:** 402401303, 402401372, 402401395, 402401398, 402401402, 402401430, 402401435, 402401442, [illegible]
325302475, 325302477, 325302482, 325302484, 325302488, 325302489, 325302493, 325302497, 325302501, 325302517, 325302518, 325302527, 325302530, 325302540, 325302546, 325302554, 325302586, 325302589, 325302602, 325302614, 325302624, 325302651, 325302658, 325302665, 325302668, 325302678, 325302681, 325302682, 325302697, 325302705, 325302710, 325302713, 325302725, 325302728, 325302733, 325302742, 325302743, 325302751. **NIZAMABAD-GODOWN ROAD:** 392000694, 392000703, 392000712, 392000722, 392000742, 392000758, 392000759, 392000794, 392000836, 392000860, 392000879, 392000913, 392000943, 392000956, 392001016, 392001030, 392001037, 392001052, 392001073, 392001093, 392001100, 392001112, 392001117, 392001121. **NIZAMABAD-VINAYAK NAGAR:** 3194000293, 3194000621, 3194000624, 3194000628, 3194000635, 3194000639, 3194000643, 3194000645, 3194000646, 3194000654, 3194000687, 3194000724, 3194000752, 3194000778, 3194000789, 3194000797, 3194000801, 3194000802, 3194000805, 3194000818, 3194000821, 3194000830, 3194000835, 319400158, 319400194, 319400195, 319400202, 319400203, 319400215, 319400216, 319400221, 319400241, 319400247, 319400258, 319400282, 319400283, 319400284, 319400302, 319400307, 319400310, 319400325, 319400330, 319400343, 319400346, 319400347, 319400351, 319400352, 319400353, 319400357, 319400363, 319400366, 319400367, 319400376, 319400379, 319400391, 319400392, 319400393, 319400394, 319400401, 319400431, 319400432, 319400436. **NIZAMABAD:** 173700158, 173700574, 173700583, 173700640, 173700660, 173700672, 173700716, 173700719, 173700728, 173700746, 173700747, 173700755, 173700760, 173700772, 173700785, 173700788, 173700790, 173700797, 173700804, 173700813, 173700815, 173700823, 173700829, 173700831, 173700838, 173700848, 173700889, 173700891, 173700923, 173700945, 173700948, 173700962, 173700970, 173700973, 173700976, 173700997.
వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే,19.03.2025 ఉ.10.00 గం.లకు **ADILABAD-NEW BUS STAND ROAD:** Muthoot FinCorp Ltd., Ground Floor, Murad Residency, H. No-7-1-8/8/3, New Bus Stand Road, Near Bus Stand Road-Hanuman Temple, Adilabad, Telangana - 504001. **KAMAREDDY:** Muthoot FinCorp Ltd., First Floor, G Srinivas, Door. No:5-5-42, W. No:5, B.No:3, N.H-7, Opposite Job Bank, Kamareddy, Telangana - 503111. **NIZAMABAD-GODOWN ROAD:** Muthoot FinCorp Ltd., Door No: 7-8-86, First Floor, Old D.No-7-8-756/4 and Part of 7-8-756/3, (1968), Old D.No-7-8-756/4, 4A,(1999), Godown Road, G C Mansion, Nizamabad District, Telangana - 503001. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్

సూర్య
హైదరాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025



సంపాదకీయం
editpage@suryaa.com

2024 సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, పెద్దగా కరుణించక అంతంత మాత్రమే వర్షాలు కురిపించడంతో అటు రాష్ట్ర వ్యాప్తంగా రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయ రంగంలో నష్ట పోవడంతో పాటు,ఇటు ఈ రాష్ట్ర ప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగునీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనే మాట అక్షర సత్యం.ఇది ఇలా వుంటే రానున్నది ముసళ్ల పండుగ అన్నట్లు అతి త్వరలో రానున్న మండు వేసవి కాలంలో త్రాగునీటికి ప్రజలు ఇంకెంత ఇబ్బందుల పాలు కావాలో,ముఖ్యంగా గ్రామాల లోని ప్రజలు నీటి కోసం ఎన్ని కిలోమీటర్లు ప్రయాణించాలో,ఎంతెంత దూరం పోవాలో తెలియని అగమ్యగొచర పరిస్థితి వారిది.ఈలాంటి సంకట పరిస్థితుల్లో రానున్న 4 నెలలు ప్రజలకు నీటి కటకటలు తప్పవు,పైగా ఈ సమస్య మున్ముందు విశ్వరూపం చూపడం తథ్యం అనే చేదు వాస్తవం సైతం ఈపాటికే మనందరికి అరటి పండు ఓలిచిపెట్టినట్లుగా బొదపడింది.ఒక విధంగా చెప్పాలంటే త్రాగునీటి అవసరాలకు ప్రజలు తీవ్ర కసరత్తు సైతం చేయాల్సిన తప్పని పరిస్థితి వారిది కాబట్టి ఈ త్రాగునీటి కష్టాల నుంచి సామాన్య ప్రజలను కొంతలో కొంత బయట పడేయాలంటే మాత్రం గ్రామ,నగర పంచాయితీ వారు యుద్ధప్రాతిపదికన ప్రత్యేక శ్రద్ధ తీసుకోని

## వేసవిలో నీటి ఎద్దడితో పాట్లు తప్పవు!

ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి నడుం బిగించాల్సిందే.ఇందులో భాగంగా వాడ,వాడలకు,వీధి వీధికి నీళ్ల ట్యాంకులను ఒక క్రమపద్ధతిలో ప్రజలకు సప్లయ్ చేసి వారి నీటి దాహర్తిని తీర్చాల్సిన గురుతర బాధ్యత వారిపై ఎంతైనా వుంది. అదేమాదిరి సామాజిక సేవా సంస్థలు,బడా పారిశ్రామిక వేత్తలు,బిజినెస్ టైకూన్స్, అయా రంగాల సెలబ్రిటీస్,రాజకీయంగా ఉన్నత స్థానాల్లో వున్న వారు,ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులు, సేవాభావం మెండుగా గల ధనికులు ఇలా ప్రతి ఒక్కరూ కూడా తమ వంతుగా ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు ఒక గొప్ప మహోన్నత దృక్పథంతో ముందుకు రావాల్సిన గొప్ప శుభ తరుణం ఇదే.ఎందుకంటే త్రాగునీరు అనేది ప్రతి ఒక్కరికి అత్యంత అవశ్యకమైన వనరు,అది లేకపోతే మానవ మనుగడకు సైతం తీవ్ర అంతరాయం ఖచ్చితంగా ఏర్పడి తీరుతుంది.వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అంతో ఇంతో ఆర్థికంగా బాగా వున్న వారు ప్రతి ఒక్కరు కూడా తమ వంతుగా, తమ కర్తవ్యంగా ఈ నీటి ఎద్దడి నివారణకు తమ సర్వశక్తులు ఒడ్డి ' మానవసేవే మాధవసేవ ', ' ప్రార్థించే చేతులకన్నా సహాయం చేసే చేతులు మిన్న ' అనే నీతి సూత్రాలకు పట్టం కట్టి,త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే,తక్షణమే చాలా వేగవంతంగా చర్యలు చేపట్టి ప్రజల కనీస అవసరం అయిన ఈ నీటి తిప్పలను కొంతలో కొంత తీర్చకలిగితే మీరు ప్రజలకు ఎంతో గొప్ప మహాత్ కార్యం చేసిన వారవుతారు. అందులో భాగంగా మీరంతా చేయాల్సిన తక్షణ కార్యం నీరు పడే అవకాశం వున్న బోర్ పాయింట్లను మంచి నైపుణ్యం గల వారి ద్వారా చూపించి బోర్లు వేసే బృహత్తర కార్యక్రమానికి మీరు స్వీకారం చూడితే, అందుకు గ్రామ,నగర పంచాయితీ వారి మద్దతు,తోడ్పాటు,సహకారం సైతం తోడైతే అది ప్రజలకు తాగునీటి బెడదను, త్రాగునీటి విషయంలో వారికున్న ఆందోళనను మీరు కొంతలో కొంత అయిన రూపుమాపిన వారవుతారు.ఎందుకంటే గతంలో ఇలా సకాలంలో వర్షాలు పడక త్రాగునీటి కరువు వచ్చిన దయనీయ పరిస్థితులు సామాన్య ప్రజలను ఎంతగా ఇక్కట్ల పాలు చేశాయో,కేవలం ఒక బిందె నీటి కోసం ఎన్నో కిలోమీటర్ల వరకు వారంతా ప్రయాణం చేశారో మనకు తెలియంది కాదు.ఒక విధంగా అలాంటి తీవ్ర అనావృష్టి పరిస్థితులు నేడు మళ్ళీ మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు.

ఏదిఏమైన ప్రతి ఒక్క మానవతావాదులు కూడా కేవలం నోటి మాట ద్వారా కాకుండా తమ చేతల ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు వచ్చిన ఈ త్రాగు నీటి గండం,యమపాశం నుంచి బయటపడే మార్గాలను అన్వేషణ గావించి వీలయినంత త్వరగా త్రాగునీటి నివారణకు,కష్టాలకు చరమగీతం పాడి తమ చేయూతను అందించి ప్రజలను యుద్ధప్రాతిపదికన, అఘమేఘాలతో ఆదుకోవాల్సిన తక్షణ కర్తవ్యం,కనీస బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.ఏమైన జల వనరులు లోపిస్తే, వర్షాదార పరిస్థితులు తీవ్ర రూపం దాల్చి జలం అడుగంటితే చుక్క నీరు కూడా అందలేని అత్యంత దారుణమైన పరిస్థితులు అయా గ్రామాలకు,నగరాలకు తలెత్తితే అక్కడి ప్రజల జీవితాలు కడు దుర్భరంగా మారడం,అతలాకుతలం కావడం, త్రాగునీటిని సైతం కాసులు పెట్టి కొనే దౌర్భాగ్య పరిస్థితులు వారికి తలెత్తడం, పొడచూపడం తథ్యం అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.అందువల్ల రాబోయే నాలుగు నెలలతో కూడిన ఈ కష్ట కాలంలో ఈ రాష్ట్ర ప్రజలందరికి కూడా త్రాగునీరు సకాలంలో అంది ఈ జలగండం నుంచి వారంతా వీలయినంత త్వరగా విముక్తి పొందాలని మనమంతా మనసా,వాచ,కర్మణ కోరుకుందాం !ప్రజలకు నీరు ప్రాణాధారం! జైహింద్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సైబర్ దాస్యం వలలో తెలుగు యువత

- భస్మాసుర హస్తంలా మారుతున్న సమస్య సైబర్ స్లేవరి
- హ్యూమన్ ట్రాఫికింగ్ కి కొత్త రూపం
- కంబోడియా సైబర్ క్రైమ్స్ బృందం వలలో ఐదువేల మంది యువకులు
- విజిటింగ్ వీసా మీద వెళ్ళిన 29,466 మంది మాయమైపోయారని అంచనా
- అనేక మందిని మోసగిస్తున్న నకిలీ రిక్రూట్మెంట్ ఏజెన్సీలు

తేజస్వి
హైదరాబాద్

ఇప్పుడు తెలుగు యువతను ఉద్యోగ రూపంలో వెంటాడుతూ భస్మాసు ర హస్తంలా మారుతున్న సమస్య సైబర్ స్లేవరి. సులభంగా ఉద్యోగం దొరుకుతుంది, ఎక్కువ జీతం అన్న అన్న ఆశలు యువతలో పెంచుతూ, చివరికి ఉద్యోగం,జీతం పక్కన పెడితే వారిని బానిసల్లా మారుస్తున్నదే ఈ 'సైబర్ స్లేవరి.' దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్యను ఆసరాగా తీసుకుని కొందరు యువతను టార్గెట్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు తాజాగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన మణి సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, ప్రపంచ వ్యాప్తంగా అనేక కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. అయితే,అదే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అనేకమంది అమాయ కులను బలిపశువులుగా మారుస్తున్న అక్రమ చట్టవ్యతిరేక కార్యకలా పాలు కూడా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒక భాగంగా సైబర్ దాస్యం సమస్య ఉధృతమవుతుంది. ఈ మధ్యకాలంలో భారతదేశంలో ముఖ్యంగా తెలుగు యువత దీనికి బాధితులుగా మారుతున్నారు.

ఈ సైబర్ దాస్యం అనేది హ్యూమన్ ట్రాఫికింగ్ కి కొత్త రూపమని అనుకోవచ్చు. ఇందులో నిరుద్యోగం,ఆర్థిక పరిస్థితులు,లేదా ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాల పేరుతో యువతను మోసం చేసి, వారి చేత బలవంతంగా డిజిటల్ నేరాల్లో పాల్గొనేటట్టు చేస్తుంది. దీనిలో భాగంగా ఎక్కువ శాతం యువతను విదేశాల్లో చట్టవ్యతిరేకంగా బంధించి , ఆన్ లైన్ మోసాలకు , డేటా చౌర్యానికి, వివిధ రకాలలో కస్టమర్స్ నుండి పెట్టుబడులు మోసంతో తీసుకోవడం వంటి పనులు చేయాల్సి వస్తుంది.

గతంలో దాదాపు ఐదువేల మంది యువకులు కంబోడియా సైబర్ క్రైమ్స్ బృందం వలలో పడి అక్కడే చిక్కుకుపోయారని వార్త కూడా వచ్చింది. డేటా ఎంట్రీ జాబ్స్ పేరుతో వారిని అక్కడకు తీసుకువెళ్ళి చివరకు సైబర్ స్లేవ్స్ గా మార్చారు. ఈ ఐదు వేల మందితో దాదాపు ఐదు వందల కోట్ల మోసానికి పాల్పడినట్టు సమాచారం. తర్వాత ముప్పై వేల మంది భారతీయ యువత మిస్ అవ్వడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పుడు మళ్ళీ మణికంఠ ఉదంతంతో దీని గురించి అందరూ అప్రమత్తం అవ్వాల్సిన సమయం వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియాకి మణికంఠ ఫోన్లో మెసేజ్ పంపించాడు. తానూ ఒక చైనా కాల్ సెంటర్ లో ఇరుక్కుపోయానని,భారతదేశంలో తనకు ఉద్యోగం ఇస్తానని చెప్పిన కంపెనీకి అక్కడకు వెళ్ళాక ఉన్న కంపెనీకి సంబంధమే లేదని ,తానూ ఏజెంట్ చేతిలో మోసపోయానని చెప్పాడు. ఇది ఒక్క మణికంఠ ఉదంతం మాత్రమె కాదు,అతనితో పాటు ఇంకొందరు తెలుగు యువత కూడా ఉండటం గమనార్హం.

అక్కడకు వెళ్ళగానే అక్కడి సైబర్ క్రైమ్స్ కు పాల్పడే బృందాలు ఉద్యోగాల కోసం వెళ్ళిన యువత పాస్ పోర్ట్ లు, మొబైల్ ఫోన్లు,



ట్రావెల్ డాక్యుమెంట్స్ వంటివి లాక్కుంటారు. తర్వాత వారిని ఒక కాల్ సెంటర్ ఉద్యోగం చేయమని బలవంతపెడతారు.అక్కడ ఆ కాల్ సెంటర్ సంస్థల ద్వారా వారు చేయాల్సిన పని ఏమిటంటే సైబర్ నేరాలు చేయటమే. మంచి ఇంగ్లిష్ పరిజ్ఞానం ఉన్నవారిని పెద్ద స్థాయి లో మోసం చేద్దామనుకుని టార్గెట్ చేసే వ్యక్తులకు నియమిస్తేబీ ప్రాంతీయ భాషలు తప్ప వేరే భాషలు రాని వారిని ఆ ప్రాంతాల్లో వారిని టార్గెట్ చేయడానికి వినియోగిస్తున్నారు. అలా చేయడానికి నిరాకరిస్తే వారిని చిత్రహింసలు పెడుతూ,కనీసం భోజనం,సరైన ప్రాథమిక వసతులు కూడా లేకుండా చేస్తున్నారు. ఈ బాధలు భరించలేక, ఇతర మార్గం లేకపోవడం వల్లనే యువత ఈ వలలో చిక్కుకుపోతున్నారు.

ఇక వారి కోసం ఇక్కడ భారతదేశంలో వేచి చూసి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతం. వారికి ఉద్యోగం ఉందో లేదో తెలియదు, తిండి తిప్పలు ఉన్నాయో లేవో తెలియదు,ఏ ఎటు వంటి సమాచారం లేని పరిస్థితుల్లో ఎంతో మనోక్షోభను అనుభవిస్తూ ఉంటున్నారు. వెళ్ళిన పిల్లలు తిరిగి వస్తారో,రారో తెలియని దుస్థితిలో వారి కోసం వేచి చూడటం తప్ప వారికి వేరే మార్గం లేదు.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖలోని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ లెక్కల ప్రకారం 2022-2024 మధ్యలో కాంబోడియా, వియత్నాం, మయన్మార్, థాయ్ ల్యాండ్ కు విజిటింగ్ వీసా మీద వెళ్ళిన 29,466 మంది మాయమైపోయారు. విజిటింగ్ వీసాపై పై దేశాల్లో అడుగుపెట్టిన వాళ్ళల్లో ఎవరూ మనదేశానికి తిరిగిరాలేదు. పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ, తెలంగాణకు చెందిన 20-39 మధ్య వయసుల వాళ్ళే ఎక్కువమంది పై దేశాలకు వెళ్ళారు. వీరిలో ఎక్కువ మంది వెళ్ళిన దేశం థాయ్ లాండ్. అక్కడకు వెళ్ళిన తర్వాత వారి డాక్యుమెంట్స్ లేకపోవడం వల్ల, వారి గురించి అక్కడి ప్రభుత్వాలకు కొదొంఅ తెలిసే అవకాశం లేదు.

తెలుగు యువత దీనికి లక్ష్యంగా మారడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) ఇంజినీరింగ్, ముఖ్యంగా ఐటి, కంప్యూటర్ సైన్స్ చదివే యువత ఎక్కువ. వీరు టెక్నాలజీ పట్ల ఆసక్తి కలిగి ఉండటంతో, సైబర్ నేర సంస్థలు వీరిని టార్గెట్ చేస్తాయి. ఎందుకంటే, వీరు త్వరగా కంప్యూటర్ పనులను అర్థం చేసుకోగలరు. తెలుగు యువతలో చాలా మందికి అమెరికా, యూరప్ లేదా ఏదైనా ఇతర దేశాల్లో స్థిరపడాలని ఉంటుంది. వీరి ఆకాంక్షలను ఆసరాగా తీసుకుని, నకిలీ రిక్రూట్మెంట్ ఏజెన్సీలు వీరిని మోసగించడానికి ప్రయత్నిస్తాయి. తెలుగు యువతలో చాలామంది మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు. వారు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని కోరుకుంటారు. అందువల్ల, ఎక్కువ జీతం, అద్భుతమైన ప్రయో జనాలు కలిగిన విదేశీ ఉద్యోగాలు అని చెప్పి మోసగించబడుతున్నారు. తెలుగు యువతలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ బాగా ఉండటం వల్ల, అంతర్జాతీయ నేర ముఠాలు వీరిని టార్గెట్ చేయడం సులభంగా జరుగుతోంది. ఎందుకంటే, వీరు గ్లోబల్ స్కామ్లను సులభంగా నడిపించగలగడం వల్ల నేర ముఠాలకు వీరు విలువైన వనరుగా మారుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పిల్లలు మంచి ఉద్యోగం సంపాదించాలని తల్లిదండ్రుల నుండి ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. ఈ ఒత్తిడి వల్ల యువత సరైన పరిశీలన లేకుండా ఏ ఉద్యోగం అయినా అంగీకరించే పరిస్థితికి చేరుకుంటారు.ఈ ఐదు ముఖ్యకారణాల వల్లే ఎక్కువ శాతం తెలుగు యువత ఈ సైబర్ దాస్యానికి బలవుతున్నారు. ఇంకా చెప్పాలంటే సోషల్ మీడియా కూడా ఈ సైబర్ స్లేవరీ కి ఒక కారణం. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఉద్యోగ ప్రకటనల వైపు యువత త్వరగా ఆకర్షింపబడుతున్నారు. ఇక పోతే భారత దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో అవగాహనలోపం వల్ల కూడా ఈ సైబర్ స్లేవరీ బారిన యువత పడుతున్నారు.

కొంత ఈ నేరాలు సాఫ్ట్ క్రైమ్స్ గా కనిపించడం వల్ల ఇలాంటి సమస్యలను ఇంకా పకడ్బందిగా చేధించే అవకాశాలు కూడా తక్కువ. ఈ నేపథ్యంలో యువతకు అవగాహన కల్పించడం, మధ్యలో వారూ ఏజెంట్స్ చేతుల్లో మోసపోకుండా ఉండేలా ఏవైనా చర్యలు తీసుకోగలిగితే ఈ సైబర్ స్లేవరీ బారి నుండి యువత బయట పడే అవకాశం కొంత మేరకైనా ఉంటుంది.

# అమెరికాను నమ్ముకొని బాగుపడ్డ దేశం లేదు”



- పశ్చాత్తాపం పడుతున్న ఉక్రెయిన్ అధినేత జెలెన్ స్కీ
- ఇప్పటివరకు అమెరికా సాయం రూ. 5.7 లక్షల కోట్లు
- యూరప్ దేశాల భద్రత కోసం స్వంత సైన్యం ఏర్పాటుకు పిలుపు
- అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రాకతో మారిన పరిస్థితులు
- మిలిటరీ సహాయం కొనసాగించాలంటే ఉక్రెయిన్ $500 బిలియన్ చెల్లించాలని డిమాండ్

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

అమెరికా ఉక్రెయిన్కి నాటో సభ్యత్వం కల్పిస్తామని హామీ ఇచ్చింది, కానీ రష్యా దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమీర్ జెలెన్ స్కీ రష్యా హెచ్చరికలను పట్టించుకోలేదు. ఫలితంగా రష్యా ఉక్రెయిన్పై యుద్ధాన్ని ప్రారంభించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్కు మద్దతుగా నిలిచి, నాటో దేశాలు ఆర్థిక, సైనిక సహాయం అందిం చాయి. ఈ మద్దతుతోనే ఉక్రెయిన్ మూడు సంవత్సరాలుగా రష్యా దాడుల ను ఎదుర్కొంటూ పోరాడుతోంది. అయితే యుద్ధం కొనసాగుతుండగానే కీలక మార్పు చోటు చేసుకుందిబైడెన్ స్థానంలో డొనాల్డ్ ట్రంప్ వచ్చాడు. గతంలో ఉక్రెయిన్కు అండగా ఉంటామని చెప్పిన అమెరికా ఇప్పుడు వెనక్కి తగ్గింది. ట్రంప్, బైడెన్కి భిన్నంగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్తో స్నేహం పెంచుకున్నాడు. అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్కి యుద్ధం కొనసాగించడం అసాధ్యం.

తన పదవిని చేపట్టిన వెంటనే ట్రంప్ పుతిన్తో 90 నిమిషాల పాటు ఫోన్లో మాట్లాడాడు. ఆ తర్వాత జెలెన్ స్కీ చేసిన వ్యాఖ్యల స్వరం ఆయన నొప్పిని స్పష్టంగా వెల్లడించిందిఅమెరికా ఉక్రెయిన్ను వదిలేసింది. ఫిబ్రవరి 24న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లు పూర్తవుతోంది. ప్రారంభంలో చాలా మంది ఉక్రెయిన్ త్వరగా ఓడిపోతుందని భావించారు. కానీ అమెరికా, యూరప్ దేశాల మద్దతుతో ఉక్రెయిన్ గట్టిగా ఎదురు తిరిగింది. ఉక్రెయిన్ సైనికులు రష్యన్ నౌకలను నాశనం చేయడం, రష్యా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందడం వంటి విజయాలు సాధించారు. ఒక దశలో ఉక్రెయిన్ 1,500 చదరపు కిలోమీటర్ల రష్యా ఆక్రమిత భూమిని తిరిగి కైవసం చేసుకుంది. అయితే అదే సమయంలో రష్యా కూడా ఉక్రెయిన్ తూర్పు ప్రాంతాన్ని ఆక్రమించి డోన్బాస్, పోక్రోవ్స్ దిశగా ముందుకు సాగుతోంది. ఖెర్సన్, జాపోరిజియా, లుహాన్స్క, డోనెట్స్క వంటి ప్రాంతాల్లో రష్యా పాలనను మరింత బలపరుస్తోంది.రష్యా యుద్ధం ప్రారంభించిన తొలి ఆరు నెలల్లో 1,19,000 చదరపు కిలోమీటర్ల ఉక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించింది. క్రిమియాతో పాటు ఇతర ఆక్రమిత ప్రాంతాలను కలిపి చూస్తే మొత్తం 1,61, 000 చదరపు కిలోమీటర్ల భూమి రష్యా ఆధీనంలోకి వెళ్లిందిఇది ఉక్రెయిన్ భూభాగంలో దాదాపు 27 శాతం. కానీ ఉక్రెయిన్ 74, 443 చదరపు కిలోమీటర్ల భూమిని తిరిగి సాధించింది. అయినప్పటికీ ఇప్పటికీ 18 శాతం భూభాగం రష్యా చేతిలోనే ఉంది. ఈ యుద్ధంలో 6 లక్షల రష్యా సైనికులు మరణించారని ఉక్రెయిన్ చెబుతోంది. అసలు ప్రపంచంలోనే రెండో అగ్రశక్తిగా చెప్పుకునే రష్యా ఇంతవరకు ఉక్రెయిన్ను పూర్తిగా ఓడించలేకపో వడానికి ముఖ్య కారణంఅమెరికా, యూరప్ దేశాల సహాయం. ఇప్పటివరకు ఈ దేశాలు కలిపి ఉక్రెయిన్కు రూ. 25 లక్షల కోట్లకు పైగా సహాయం అందించాయి. అందులో అమెరికా ఒక్కటే రూ. 5.7 లక్షల కోట్లు ఇచ్చింది.

జో బైడెన్ ఎన్నికల్లో ఓడిపోవడం ఉక్రెయిన్కు పెద్ద దెబ్బ. బైడెన్ హయాంలో ఉక్రెయిన్కు భారీ స్థాయిలో మిలిటరీ సహాయం అందింది. యాంటీ-ఎయిర్ క్రాఫ్ట్ మిసైల్స్, రాకెట్లు, ఏరియల్ బాంబులు, ఎఫ్-16 యుద్ధవిమానాలు వంటి ఆయుధాలను అమెరికా అందించింది. 2022 ఫిబ్రవరి 24 నుంచి 2025 జనవరి 9 వరకు అమెరికా ఉక్రెయిన్కు అందించిన మొత్తం సహాయం రూ. 5.7 లక్షల కోట్లు. పదవి నుంచి దిగిపోయే ముందు కూడా బైడెన్ ఉక్రెయిన్కు $500 మిలియన్ డాలర్ల ప్యాకేజీ మంజూరు చేశాడు. ఇంకా $2.25 బిలియన్ డాలర్లు రావాల్సి ఉంది.

కానీ ట్రంప్ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ట్రంప్, పుతిన్తో ఫోన్లో గంటన్నర మాట్లాడిన తర్వాత చేసిన వ్యాఖ్యలు ఉక్రెయిన్కు తీవ్రమైన ముంపు తీసుకువచ్చాయి. ట్రంప్ ప్రకటనల ప్రకారం, నాటోలో ఉక్రెయిన్ చేరడం అసాధ్యం, రష్యా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి పొందడం దాదాపు అసాధ్యం. అంతేకాదు, బైడెన్ తరహాలో మిలిటరీ సహాయం కొనసాగించాలంటే ఉక్రెయిన్ $500 బిలియన్ విలువైన ఖనిజ సంపదను అమెరికాకు అప్పగించాలని ట్రంప్ డిమాండ్ చేశాడు. జెలెన్ స్కీ దీనిని తిరస్కరించాడు. రక్షణ నిపుణుల అంచనా ప్రకారం, ట్రంప్ మద్దతు నిలిపివేస్తే ఉక్రెయిన్ నాలుగు నుంచి ఆరు వారాలకు మించి యుద్ధాన్ని కొనసాగించలేకపోవచ్చు. అందుకే జెలెన్ స్కీ“అమెరికా మద్దతు లేకుంటే ఉక్రెయిన్ మనుగడ కష్టమే” అని బహిరంగంగా అంగీకరించాడు.

ట్రంప్ పాలనలో అమెరికా మీద ఆశలు పెట్టుకోవడం మానేయాలని, యూరప్ దేశాలు తమ భద్రత కోసం స్వంత సైన్యం (యూరోపియన్ ఆర్మీ) ఏర్పాటు చేసుకోవాలని జెలెన్ స్కీ పిలుపునిచ్చాడు. ఇటీవల ట్రంప్, పుతిన్తో మాట్లాడిన తర్వాత ఉక్రెయిన్కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, యూరప్ దేశాలను సంప్రదించకుండా రష్యాతో చర్చలు జరిపడం ఈ నిర్ణయానికి దారి తీసింది. “యూరప్ భద్రతకు ప్రమాదం వాటిల్లే అంశాల్లో అమెరికా ‘నో’ చెప్పొచ్చు. కాబట్టి ఇప్పుడు యూరప్ తన సైనిక శక్తిని పెంచుకోవాలి” అని జెలెన్ స్కీ అన్నాడు. అంతేకాదు, ఉక్రెయిన్ని పక్కన పెట్టి ఎలాంటి ఒప్పందాలూ జరగవని స్పష్టం చేశాడు“ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి నిర్ణయాలు తీసుకోలేరు. యూరప్ లేకుండా యూరప్ భద్రతపై నిర్ణయాలు తీసుకోలేరు.”

**అమెరికా మోసానికి మరో ఉదాహరణ:**

ఉక్రెయిన్తో పాటు యూరప్ దేశాల భద్రతలో అమెరికా వెనుకడుగు వేయడం అన్యాయమే. కానీ ఇది కొత్త విషయం కాదు. చరిత్రలో అమెరికాను నమ్మి అభివృద్ధి చెందిన దేశం ఒక్కటి కూడా లేదు. ప్రపంచంలోని అనేక యుద్ధాల వెనుక అమెరికా ఉంది. పొరుగు దేశాల మధ్య సంఘర్షణలను రెచ్చగొట్టి ఆయుధాలను అమ్మడం, యుద్ధాల ద్వారా లాభాలను అందుకోవడం అమెరికా వ్యూహం. జెలెన్ స్కీ ఈ నిజాన్ని ఆలస్యంగా గ్రహించాడు. అమెరికా మాటలు నమ్మి శత్రువైన రష్యాతో యుద్ధానికి దిగిన ఉక్రెయిన్ ఇప్పుడు ఒంటరైంది. కొత్త అధ్యక్షుడు ట్రంప్ మద్దతును ఉపసంహరించుకోవడం మరోసారి స్పష్టం చేసిందిఅమెరికా మాటలు నమ్మి బాగుపడే దేశం మరొకటి ఉండదని.

# వాల్మీకి బోయల ఎస్టీ డిమాండ్ ను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

-మీనుగు రఘుపతి,
9553808855

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వాల్మీకిబోయల జనాభా ఎక్కువ కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపోటములను శాసిస్తారు.కానీ కులవృత్తి లేక సరైన విద్య,ఉపాధి లేక నేటికి వలసలు వెళ్తూ కూలీలుగా కాలం వెల్లదీస్తున్నారు. అనేక సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతునే ఉన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వాల్మీకిబోయల బతుకులు మారడం లేదు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కూడ వాల్మీకి బోయలను మోసం చేసింది.

భారతదేశంలోని జంతు వేటను ప్రధాన వృత్తిగా కలిగియున్న అటవీక తెగలలో వాల్మీకిబోయ ఒకటి.భారతదేశంలో చాల రాష్ట్రాలల్లో షెడ్యూల్ ట్రైబల్స్ గా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలల్లో కొన్ని జిల్లాల్లో గిరిజన తెగలుగా మరికొన్ని జిల్లాలో బి.సి-ఎ లుగా, వీరు అడవులలో నుండి వచ్చిన ట్రైబులుగా ఎస్టి లుగా1968 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. ఆ తర్వాత రాజకీయ కారణాలతో వాల్మీకి బోయలను గిరిజన జాబితా నుంచి తొలగించారు.

రాజ్యాంగంలో ప్రజలకు పరిపాలనలో ఆర్థిక అభివృద్ధిలో అన్ని రంగాలలో సముచిత స్థానం ఉండాలని సమస్థ రంగాలకు రిజర్వేషన్ల ఆందించిన పితామహుడు సాహు మహరాజు,ఆయన ఆశయ సాధనలో డా,,బిఆర్ అంబేద్కర్ బోయ ప్రజలు బ్రిటిష్ వారి నుండి ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి,సిటి యాక్టు క్రింద జైల్లలో ప్రాణత్యాగం చేసి అన్ని రంగాలలో వెనుకబడిపోతున్నారని గ్రహించి భారత రాజ్యాంగచట్టంలో బోయలు అటవీక గిరిజనులు అని ఎస్టీ రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు.

భారత రాజ్యంగ చట్టం 1951 జి.ఓ యం.యస్ 1527/1951 ప్రకారం ఎస్టీగా గుర్తించింది.1968 సం,, వరకు బోయలు ఎస్టీలోనే కొనసాగినారు.చిన్న చిన్న కారణాలను చూపుతూ అప్పటి నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం వాల్మీకిబోయల ఎస్టి రిజర్వేషన్ ను రద్దు చేసి, బిసి-ఎ జాబితాలో చేర్చి బోయలకు తీవ్రఅన్యాయం చేసింది. అప్పటి నుండి దశాబ్దాలుగా వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్యమిస్తూనేవున్నారు.

ప్రపంచీకరణ వల్ల బోయలు అడవులను వదిలి మైదాన ప్రాంతాలకు వచ్చి స్థిరపడ్డారు, కులవృత్తి లేని బోయలు సమాజంలో సరియైన గుర్తింపు లేక ఆర్థిక, సామజిక, రాజకీయ, విద్య,ఉపాధి రంగాలలో వెనుకబాటుకు గురైయ్యారు. రాష్ట్రంలో గత భారస ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని గిరిజన రిజర్వేషన్లు పెంచుటకు మరియు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు సమగ్రమైన నివేదికను అందించాలని చెల్లప్ప కమిషన్ ను ఏర్పాటు చేసింది.

తరువాత చెల్లప్ప కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వాల్మీకిబోయల స్థితిగతులను అధ్యయనం చేసి వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ ను అందించింది. తదనుగుణంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2017 సం,,లో అసెంబ్లీ లో వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతం వరకు పెంచుతూ ఎల్.ఎ. బిల్.నెం.6/2017 ను తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించటం జరిగింది.కేంద్రప్రభుత్వం కొన్ని సాంకేతిక కారణాలను చూపిస్తూ బిల్లును ఆమోదించలేదు.అప్పటి నుండి మళ్ళీ బోయలు అనేక ఉద్యమాలు నిర్వహిస్తూనే ఉన్నారు.గత భారస ప్రభుత్వం రెండవసారి అసెంబ్లీ సమావేశాల్లో మాజీ సి.ఎం కె.సి.ఆర్ గారు శాసనసభలో వాల్మీకిబోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది.కానీ నేటికీ ఆ యొక్క ప్రక్రియ ముందుకు సాగలేదు.రాష్ట్రంలో ఎన్నికలు వచ్చాయి.

కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అనేక సభలల్లో మాట్లాడుతూ మీ పాలమూరు నల్లమల బిడ్డను మీ బాధలను దగ్గరుండి కండ్లరా చూసినవాడిని వాల్మీకిబోయలు ఎస్టీ డిమాండ్ కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్టీ రిజర్వేషన్ ప్రక్రియను వెంటనే కొనసాగిస్తామని తెలిపాడు.కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాల్మీకి బోయల ఎస్టీ డిమాండ్ ను విస్మరించి మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ ప్రక్రియను తక్షణమే మొదలుపెట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకిబోయలు మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

## భారతి ఆక్సాలైఫ్ ఇన్సూరెన్స్‌లో 360 వన్ పెట్టుబడి

న్యూఢిల్లీ: ప్రముఖ జీవిత బీమా ప్రొవైడర్ భారతి అక్సా లైఫ్ ఇన్సూరెన్స్, 360 వన్ ఆస్తి నిర్వహించే నిధుల నుండి గణనీయమైన పెట్టుబడిని ప్రకటించింది. ఈ లావాదేవీలో భాగంగా, 360 వన్ అసెట్, దాని నిధుల ద్వారా భారతి అక్సా లైఫ్ ఇన్సూరెన్స్ లో 15% వాటాను కొనుగోలు చేస్తుంది,
భారతీ అక్సా లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ పరాగ్ రాజా మాట్లాడుతూ "భారతీ అక్సా లైఫ్ ఇన్సూరెన్స్లో పెట్టుబడిదారుడిగా 360 వన్ అసెట్ను స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ పెట్టుబడి మా వ్యాపార నమూనా యొక్క బలాన్ని, దీర్ఘకాలిక వృద్ధికి నిబద్ధతను మరియు భారతదేశంలో జీవిత బీమాను పునర్నిర్వచించాలనే మా దార్శనికతను నొక్కి చెబుతుంది.
ఈ భాగస్వామ్యంతో, మేము ఆవిష్కరణలను మరింత వేగవంతం చేయడం, మా ఉత్పత్తి సమర్పణలను మెరుగుపరచడం, మా సేవా అనుభవాన్ని పటిష్టం చేయడం మరియు మా మార్కెట్ ఉనికిని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాము. కలిసి, మేము స్థిరమైన వృద్ధిని నడిపించడానికి మరియు మా కస్టమర్లు మరియు వాటాదారులకు శాశ్వత విలువను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## కొంపల్లిలో ఓరాఫైన్ జ్యువెలరీ 7వ స్టోర్




హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్ ఓరా, కొంపల్లిలో కొత్త స్టోర్ను ఏర్పాటు చేసి ప్రారంభించడం ద్వారా హైదరాబాద్లో తన ఉనికిని విస్తరించుకుంది.డెడికేటెడ్ వివాహ ఆభరణాల లాంజ్ కాబోయే వధువులకు, కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పర్సనలైజ్ అనుభవాన్ని అందిస్తుంది. అందరికీ అత్యుత్తమ ఆభరణాలను ఎంపికను సజావుగా నిర్ధారిస్తుంది. ఆధునిక లేఅవుట్, చక్కని అలంకరణ, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల్లో విస్తరించి ఉన్న యాంబియంట్ లైటింగ్తో నూతన స్టోర్ ఇంటీరియర్స్ లగ్జరీని, అధునాతనత పట్ల ఓరాఅంకితభావాన్ని చాటిచెబుతాయి. భారతదేశంలో ప్రత్యేకంగా పేటెంట్ పొందిన 73-కోణాల వజ్రం, సమకాలీన 'ఏక్తా'ది వెడ్డింగ్ కలెక్షన్, ఆస్ట్రా, డిజైర్డ్ మరియు ప్లాటినం కలెక్షన్లను కలిగి ఉన్న ప్రఖ్యాత 'ఓరాక్రౌన్ స్టార్'కలెక్షన్తో పాటు ఓరా సంపన్న కలెక్షన్లను అన్వేషించేందుకు వినియోగదారులను ఆహ్వానిస్తోంది. కొంపల్లి స్టోర్ ప్రారంభం గురించి ఓరామేనేజింగ్ డైరెక్టర్ దీపు మెహతామాట్లాడుతూ, "హైదరాబాద్లో మా నూతన స్టోర్ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ నగరం మొదటి నుంచీ చక్కటి ఆభరణాల పట్ల చక్కని అభిరుచిని కలిగి ఉంది. హైదరాబాద్ అనేది ఆధునికతతో సంప్రదాయాన్ని మిళితం చేసే మార్కెట్. ఇది సమకాలీన డిజైన్లతో వారసత్వ హస్తకళను సమతుల్యం చేసే ఓరాకలెక్షన్ తరహాలోనే ఉంటుంది. మా కొత్త స్టోర్ నగరంలోని ఆభరణాల ప్రియులకు ప్రియమైన గమ్యస్థానంగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాము" అని ధీమా వ్యక్తం చేశారు.

## "ఆగామా" కలెక్షన్‌ను ఆవిష్కరించిన రా మాంగో



భారతీయ ఫ్యాషన్ బ్రాండ్ రా మాంగో, "ఆగామా" కలెక్షన్ ను ప్రారంభించినట్లు ప్రకటించడానికి గర్వంగా ఉంది. తీర్థయాత్ర, ఆచారం మరియు భక్తి యొక్క ఇతివృత్తాల నుండి ప్రేరణ పొందిన ఈ కలెక్షన్ ప్రకృతికి తిరిగి రావడం, భూమిని ఆరాధించడం మరియు గ్రహం పట్ల గౌరవాన్ని అన్వేషిస్తుంది. రా మాంగో వ్యవస్థాపకుడు సంజయ్ గార్గ్ రూపొందించిన "ఆగామా" A కలెక్షన్, సంప్రదాయం మరియు ఆవిష్కరణల మిశ్రమాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ప్రచారాన్ని గార్గ్ స్వయంగా రూపొందించారు, ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్ ఆశిష్ షా చిత్రీకరించారు
"ఆగామా" అనేది ఆచారం మరియు భక్తిని కొత్త మార్గంలో స్వీకరించడం గురించి" అని రా మాంగో వ్యవస్థాపకుడు సంజయ్ గార్గ్ అన్నారు. "ఈ సేకరణ ద్వారా, ప్రకృతి మరియు భూమితో అనుబంధం యొక్క ఆనందం ద్వారా లోతుగా ప్రేరణ పొంది, భవిష్యత్తు కోసం ఎదురుచూస్తూ గతాన్ని తిరిగి ఊహించుకునే ప్రపంచంలోకి మనం మునిగిపోతున్నాము. ఈ సేకరణ ప్రజలు తమ చుట్టూ ఉన్న ప్రపంచంతో వారి సంబంధాన్ని ప్రతిబింబించేలా ప్రోత్సహిస్తుందని నేను ఆశిస్తున్నాను." అన్నారు.

## ఏఐ ఆధారిత నథింగ్ ఫోన్ (3ఏ) సిరీస్



లండన్ యందు నెలకొల్పబడి యున్న టెక్నాలజీ కంపెనీ నథింగ్ ఫోన్ (3ఏ) సిరీస్ యందు ప్రో-లెవెల్ కెమెరా సిస్టమ్ ఉంటుందని ప్రకటించింది, అది వాడుకదారులు ఏ వాతావరణంలో అయినా సరే నిజమైన స్మార్ట్ఫోన్ ఫోటోలు మరియు వీడియోలను తీసుకోవడానికి వీలు కలిగిస్తుంది. ఫోన్ (3ఏ) సిరీస్ కొత్త పెరిస్కోప్ లెన్స్ను ఏఐ స్పష్టతను పెంచే అల్గారిథమ్లతో సమ్మిళితం చేస్తూ ఒక ఫ్లాగ్షిప్ ఫోటోగ్రఫీ స్మార్ట్ఫోన్ లాగా పనితీరును కనబరుస్తుంది. ఇంతకు మునుపు ఉన్న తన ఫోన్ (2ఏ) తో పోలిస్తే ఫోన్ (3ఏ) సిరీస్ కెమెరా గణనీయమైన మెరుగుదలలను కలిగి ఉంటుంది. దీని అత్యంత ముఖ్యమైన ఆధునీకరణలలో, 50 ఎంపి పెరిస్కోప్ లెన్స్ను జోడించడం అనేది ఒకటి, ఇది ప్రస్ఫుటమైన మరియు వివరణాత్మక మాక్రో షాట్లను మరియు 70 ఎంఎం పోర్ట్రెయిట్ -కచ్చితమైన దృష్యాత్మక నిడివిని అందిస్తూ 3 ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6 ఎక్స్ ఇన్-సెన్సార్ జూమ్ మరియు 60x ఎక్స్ అల్ట్రా జూమ్ను అందజేస్తుంది. నథింగ్ యొక్క ట్రూలెన్స్ ఇంజిన్ 3.0 అనేది ఏఐ టోన్ మ్యాపింగ్ మరియు సన్నివేశం గుర్తింపు సమ్మిళితం ద్వారా ప్రొఫెషనల్-గ్రేడ్, నిజంగా-ప్రాణం-కలిగియున్న ఫోటోగ్రఫీని ఉత్పన్నం చేయడానికి ఎలైట్ హార్డ్వేర్ను ఉపయోగిస్తుంది. ట్రూలెన్స్ ఇంజిన్ ప్రతి బొమ్మనూ అర్థం చేసుకుంటుంది మరియు తర్వాతి-తరం కంప్యుటేషనల్ సాంకేతికతతో శ్రేష్టమైన ఫోటోగ్రాఫ్ సంబంధిత సమతుల్యతను సాధించడానికి దానిని మలచుకుంటుంది.

## మార్చి 6న ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 10వ ఎడిషన్

INDIAN INNOVATION ICONS 2025 by Marico Innovation Foundation

ముంబై: మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ యొక్క 10వ ఎడిషన్ను నిర్వహించనుంది, ఇది ప్రస్తుతం దాగి ఉన్న, సంభావ్యంగా గేమ్-ఛేంజింగ్ ఆవిష్కరణలను గుర్తిస్తుంది, దీనిని గతంలో ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అవార్డ్స్ అని పిలిచేవారు . ఈ గ్రాండ్ ఈవెంట్ మార్చి 6, 2025న ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుంది, ఇందులో 1,000 మంది ప్రముఖ నాయకులు, వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు మరియు మార్పు తీసుకురావాలనుకునేవారు కలిసి వస్తారు. ఈ ల్యాండ్మార్క్ ఎడిషన్ వ్యాపార మరియు సామాజిక వర్గాలలో ఏడు పురోగతి ఆవిష్కరణలను గౌరవిస్తుంది, వీటిని టెలికమ్యూనికేషన్, స్పేస్ టెక్, నీటి నిర్వహణ, తయారీ, సహాయక సాంకేతికత మరియు విద్యా రంగాలలో విస్తరించి ఉన్న 1000 ఎంట్రీల నుండి ఎంపిక చేస్తారు. విజేతలు టిఈడి-శైలి చర్చల ద్వారా వారి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాలను పంచుకుంటారు, హాజరైన వారికి వారి దృష్టి మరియు పట్టుదల గురించి ఒక ప్రత్యేక సంగ్రహావలోకనం అందిస్తారు.
మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్ష్ మారివాలా మాట్లాడుతూ, "భారతదేశ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ అసాధారణ వృద్ధిని చూస్తోంది, వ్యవస్థాపకులు మరియు మార్పు తీసుకురావాలనుకునేవారు స్థానిక మరియు ప్రపంచ ప్రభావాన్ని చూపే పరిష్కారాలను నడుపుతున్నారు. ఈ వేదిక యొక్క 10వ ఎడిషన్ను జరుపుకుంటున్న సందర్భంగా, మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ పరిశ్రమలను పునర్నిర్వచించుకుంటున్న మరియు తదుపరి విధ్వంసక ఆలోచనల తరంగాన్ని ప్రేరేపించే మార్గదర్శకులను జరుపుకోవడం మరియు మద్దతు ఇవ్వడం కొనసాగిస్తోందన్నారు.

# ఫ్లాట్గా ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 28 పాయింట్లు, నిఫ్టీ 12 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం నష్టాలతో ట్రేడింగ్ మొదలుపెట్టిన సూచీలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. రోజంతా లాభ-నష్టాల మధ్య చలించిన సూచీలు చివరకు ఫ్లాట్గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 75,787.27 (క్రితం ముగింపు 75,967) వద్ద నష్టంతో ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఇంట్రాడేలో 75,581 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 28 పాయింట్లు తగ్గి 75,939 వద్ద ముగిసింది. నిఫ్టీ 12 పాయింట్లు నష్టంతో 22,932 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్యూఎల్, భారతీ ఎయిర్టెల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, సన్ ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్ సీ ఎల్ టెక్నాలజీస్, ఎంఅండ్ఎం, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. జొమాటో, యాక్సిస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,962.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఎంజి మోటార్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అనురాగ్ మెహ్రోత్రా



జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా టుడే, అనురాగ్ మెహ్రోత్రాను కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌హోగా నియోగిస్తున్నట్లుగా ప్రకటించింది. మూడు దశాబ్దాల ప్రొఫెషనల్ అనుభవం కలిగిన ఆయన, ఆటోమేటివ్ రంగం విక్రయాలు, మార్కెటింగ్, వ్యూహరచన, మరియు వ్యాపారాభివృద్ధిలో కీలకమైన లీడర్‌హోషిప్ పాత్రలను నిర్వహించారు. ఆయనకు ఉన్న విస్తృతమైన అనుభవంలో, ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ కంపెనీల్లో లీడర్షిప్ హోదాలు కూడా ఉన్నాయి. ఆయన గతంలో టాటా మోటర్స్ కమర్షియల్ వెహికల్స్ హోలో స్ట్రేటజీ అండ్ ఇంటర్నేషనల్ బిజినెస్ విభాగపు వైస్ ప్రెసిడెంటుగా, ఫోర్డ్ ఇండియాలో ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌హోగా పదవులు నిర్వహించి ఉన్నారు. అనురాగ్ గారి స్వస్థలం గురుగ్రామ్‌హో. ఆయన కంపెనీ యొక్క వ్యూహాత్మక అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు నడిపించటమే కాక, కంపెనీ యొక్క నాలుగు బ్రాండ్ పునాదులైన - వైవిధ్యం, అనుభవం, ఆవిష్కరణ మరియు కమ్యూనిటీలను పటిష్టం చేస్తారు. రాజీవ్ ఛాబా ఆరంభం నుండి ఎంజి బ్రాండును స్థాపించటంలో కీలకమైన పాత్రను నిర్వహించారు. ఆయన నాయకత్వంలో, దేశంలోని నాలుగు అగ్రగామి కార్ బ్రాండ్లలో ఒకటిగా ఆవిర్భవించి, ఆవిష్కరణకు, వివిధ విభాగాల్లో కొత్తపుంతలకు ప్రమాణాలను నిర్ధారించింది. అధునాతనమైన పలు వినూత్నమైన ఉత్పత్తులను లాంచ్ చేయటానికి ఆయన శ్రీకారం చుట్టారు. క్రొత్త నియామకాన్ని గురించి మాట్లాడుతూ, యూదే, ప్రెసిడెంటుకు అసిస్టెంట్ మరియు ఇంటర్నేషనల్ ఆపరేషన్ హెడ్, "భారతదేశంలో ఎంజి బ్రాండు నిర్మాణంలో ఆయన చూపిన అసామాన్యమైన నాయకత్వానికిగాను మేము ఆయనకు కృతజ్ఞులం. అనురాగ్ గారి వైవిధ్యభరితమైన అనుభవం, స్థానిక మరియు అంతర్జాతీయ మార్కెట్ తీరుతెన్నుల పట్ల ఆయనకు ఉన్న లోతైన అవగాన, ఈ ప్రస్థానాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్ళటంలో కీలకం కాగలదు." అన్నారు

## ఆటమ్ ఆన్ వీల్' ప్రచారంతో అణుశక్తిపై అవగాహన




'శ్రీకాకుళం : అణుశక్తి వివిధ ఉపయోగకరమైన అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి "ఆటమ్ ఆన్ వీల్" పేరిట మొబైల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యేక ప్రచారం నవంబర్ 13, 2024న శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించబడింది. నవంబర్, డిసెంబర్, 2024 మరియు జనవరి, 2025 సహా గత 3 నెలల్లో, ఈ వినూత్న ప్రచారం ద్వారా దాదాపు 64755 మందికి అణుశక్తి గురించి సమాచారం అందించబడింది. ప్రత్యేక అంశాలు మరియు సృజనాత్మక విధానంతో, ఈ ఎగ్జిబిషన్ శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాలోని 15 కంటే ఎక్కువ మండలాల్లోని సుమారు 139 గ్రామాల పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ మార్కెట్లు మొదలైన వాటిని సందర్శించడం ద్వారా విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన సాధారణ ప్రజలను విజయవంతంగా అవగాహన కల్పించింది. జనవరి, 2025 చివరి నుంచి ఫిబ్రవరి 12 వరకు, శ్రీకాకుళం, విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలోని 71 గ్రామాలలో అణుశక్తి యొక్క సామాజిక ఉపయోగాల గురించి సుమారు 12904 మందికి సమాచారం అందించబడింది. ఈ ప్రచారానికి విద్యార్థులు, మహిళలు, యువత, గ్రామ పంచాయతీ సభ్యులు, సాధారణ గ్రామస్తులు మరియు ఇతర ప్రజల నుండి భారీ మద్దతు మరియు మంచి సహకారం లభించింది. ఈ ప్రజా అవగాహన ప్రచారంలో భాగంగా, అణుశక్తి మరియు భద్రత యొక్క వివిధ అంశాలపై అనేక విద్యా చిత్రాలను మొబైల్ ఎగ్జిబిషన్ సమయంలో అంతర్గత ప్రొజెక్షన్ సిస్టమ్ మరియు ఎల్ఈడి టీవీ ద్వారా ప్రదర్శించారు. సృజనాత్మక కరపత్రాలు మరియు ప్రచురణల ద్వారా ప్రతిపాదిత అణు విద్యుత్ ప్లాంట్లు మరియు వివిధ సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు మరియు వివరించారు. అణుశక్తికి సంబంధించి స్థానిక గ్రామస్తుల ఉత్సుకత మరియు సందేహాలను పరిష్కరించడానికి బృంద సభ్యులు కూడా అవిశ్రాంతంగా కృషి చేశారు.

## పెన్షన్ గోల్2ను ఆవిష్కరించిన బజాజ్ అలయంజ్ లైఫ్

పుణె: భారతదేశపు ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజాల్లో ఒకటైన బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా బజాజ్ అలయంజ్ లైఫ్ గ్యారంటీడ్ పెన్షన్ గోల్ 2 ప్లాన్ ను ఆవిష్కరించింది. ఈ నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ ఇమ్మీడియట్ మరియు డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్ అనేది తమ రిటైర్మెంట్ ప్రణాళికపై కస్టమర్లకు తోడ్పాటు అందించే విధంగా డిజైన్ చేయబడింది. పరిశ్రమలోనే తొలిసారిగా 30 ఏళ్ల వరకు వాయిదా వేసుకోగలిగే విధమైన ఫీచరు ఇందులో ఉంది. దీంతో 35 ఏళ్ల వయస్సు నుంచే తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకునే దిశగా కస్టమర్లకు ఈ వినూత్న పెన్షన్ ప్లాన్ సహాయకరంగా ఉండగలదు. సాధ్యమైనంత ముందుగా రిటైర్మెంట్ ప్లానింగ్కి వీలు కల్పించగలదు.

BAJAJ Allianz
LIFE GOALS. DONE.

"ఆరోగ్య సంరక్షణ మెరుగుపడటంతో భారత్లో జీవిత కాలం పెరుగుతోంది. నేడు చాలా మంది జీవితకాలం ఎనభై, తొంభై ఏళ్ల వరకు కూడా ఉంటోంది. అంటే దాదాపు 25-30 ఏళ్ల పాటు క్రమబద్ధమైన ఆదాయం లేకుండా గడపాల్సిన పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలోనే రిటైర్మెంట్ ప్లానింగ్ ప్రాధాన్యత మరింతగా పెరిగింది. అంతర్జాతీయంగా చూస్తే రిటైరీలు సాధారణంగా రెండో ఆదాయ వనరుగా సోషల్ సెక్యూరిటీపై ఆధారపడుతుంటారు. కానీ భారతీయులకు అలాంటి వెసులుబాటు లేదు. కాబట్టి స్ట్రక్చర్డ్ రిటైర్మెంట్ సొల్యూషన్స్తో ఈ అంతరాన్ని పూరించాల్సిన అవసరం ఉంది. తమ ఆర్థిక భవిష్యత్తు విషయంలో కస్టమర్లు కొంత వెసులుబాటు మరియు కచ్చితత్వాన్ని కోరుకుంటారని బజాజ్ అలయంజ్ లైఫ్కి తెలుసు. అందుకే వారు 35 ఏళ్ల వయస్సు నుంచే పొదుపు చేయడాన్ని ప్రారంభించేలా మేము బజాజ్ అలయంజ్ లైఫ్ గ్యారంటీడ్ పెన్షన్ గోల్ 2 ను ప్రవేశపెడుతున్నాం. పరిశ్రమలోనే తొలిసారిగా 30 ఏళ్ల డిఫర్మెంట్ ఆప్షన్, బహుళ యాన్యుటీ ఆప్షన్లతో, జీవితకాలం పాటు స్థిరంగా ఆదాయాన్ని అందిస్తూ, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యంతో జీవిత లక్ష్యాలను సాధించుకునేలా కస్టమర్లకు ఇది సహాయకరంగా ఉంటుంది" అని బజాజ్ అలయంజ్ లైఫ్ ఎండీ & సీఈవో తరుణ్ చుగ్ తెలిపారు

## రియల్‌మీ పి3 ప్రో 5జి మరియు పి ఎక్స్ 5జిల పరిచయం




రియల్‌మీ భారత యువత లో పేరుగాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది రియల్ మీపి3 సిరీస్ 5జిని గౌరవంగా పరిచయం చేసింది. అది ఇండియా వాళ్ళకి మాత్రమే ముఖ్యంగా డిజైన్ చేయబడింది. రియల్‌మీ పి3 ప్రో 5జి మరియు రియల్ మీపి 3x 5జి నడిపిన సిరీస్ బ్రాండ్ పిలాసఫీ తో పాటు ఎక్కడా చూడని ఆవిష్కరణ ని భారతీయ వినియోగదారులకు అందిస్తుంది. పనితీరు, మన్నిక మరియు స్టైల్ ని ముఖ్యంగా అందిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్స్ మిడ్ రేంజ్ విభాగం లో సెట్ చేస్తుంది. అది రియల్ మీ యొక్క నిబద్ధత ని అందిస్తుంది. అది రియల్ మీ యొక్క నిబద్ధత ని విభాగం లో మొదటి ఆవిష్కరణ గా వారి వినియోగదారులకి అందిస్తుంది.
"రియల్‌మీ పి3 ప్రో 5జి మరియు రియల్ మీపి3 ఎక్స్ 5జి లను మీకు పరిచయం చెయ్యడం నాకు సంతోషంగా ఉంది. ఈ రెండు పరికరాలు మన ఆవిష్కరణ మరియు వినియోగదారులకి తగ్గట్టు డిజైన్ చెయ్యడం వంటి వాటి ఎక్కువ దృష్టి పెడతాయి మరియు నిబద్ధత తో ఉన్నాయి. రియల్‌మీ పి3 ఎక్స్ 5జి దాని యొక్క కాంతివంతమైన రంగులను మార్చే ఫైబర్‌తో మరియు స్నాప్ డ్రాగన్ 7 ఎస్ జెన్ 3 చిప్ సెట్ తో వస్తుంది మరియు అది విభిన్నమైన మరియు శక్తివంతమైన అనుభవాన్ని అందిస్తుంది. రియల్‌మీ పి3 ఎక్స్ 5 జి దాని యొక్క పెద్ద బ్యాటరీతో మరియు టాప్ టైర్ వాటర్ ప్రూఫ్ పనితీరు ని అందిస్తుంది మరియు అది ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులను అయినా తట్టుకునే విధంగా తయారు చేయబడినది. రెండు పరికరాలు మెరుగైన పనితీరుని, ఆకర్షణీయమైన విజువల్స్‌ని మరియు మన్నికని అందిస్తాయి మరియు అవి వినియోగదారులకు ఒక చక్కని ఎంపిక గా నిలుస్తాయి." అన్నారు.

## టాటా ఏఐజీ "విత్ యు లైక్ ఫ్యామిలీ, విత్ యూ ఆల్వేస్" క్యాంపెయిన్




ముంబై: ప్రతి కుటుంబంలోను అంతర్గతంగా ఉండే ప్రేమ, సంరక్షణతో కూడుకున్న బంధాన్ని ఆవిష్కరించేలా 'విత్ యూ లైక్ ఫ్యామిలీ, విత్ యూ ఆల్వేస్' పేరిట భారతదేశపు దిగ్గజ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తమ తాజా బ్రాండ్ క్యాంపెయిన్ను ప్రవేశపెట్టింది. పైకి చెప్పకపోయినా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా మన వారు మనకు జీవితంలోని అన్ని దశల్లోనూ వెంట ఉంటారనే ఒక భరోసా భావాన్ని వ్యక్తపర్చేలా ఈ ప్రచార కార్యక్రమం ఉంటుంది. జీవితంలోని వివిధ దశల్లో "తండ్రి" మరియు "కుమారుడి" మధ్య బంధాన్ని ఇది ఆవిష్కరిస్తుంది.
"ఎక్కువగా బైటికి చెప్పకపోయినా తండ్రీ, కొడుకు మధ్య పటిష్టంగా ఉండే బంధాన్ని ఈ క్యాంపెయిన్ ఆవిష్కరిస్తుంది. వయస్సు పెరిగే కొద్దీ వారు ఒకరిపై మరొకరికి గల ప్రేమను బైటికి వ్యక్తపర్చడం వారికి కష్టంగా అనిపించవచ్చు. కానీ అవసరమైన ప్రతి సందర్భంలోనూ వారు ఒకరికొకరు తోడుగా ఉంటారు. మా వినియోగదారులు కూడా, జీవితంలోని వివిధ దశల్లో నిశ్శబ్దంగా, బేషరతుగా తమ కుటుంబానికి రక్షణ కల్పిస్తున్న గాథను ఈ కథ ద్వారా తెలియజేయదల్చుకున్నాం. తామెంతో ప్రేమించే వారికి సాధ్యమైనంత మెరుగ్గా భద్రత కల్పించేందుకు తోడ్పడే పరిష్కార మార్గాలను అందించడం ద్వారా, వారి ప్రస్థానంలో టాటా ఏఐజీ మద్దతుగా నిలుస్తుంది. "విత్ యు లైక్ ఫ్యామిలీ, విత్ యూ ఆల్వేస్" అనేది ఈ నమ్మకాన్నే ప్రతిఫలించేదిగా ఉంటుంది. కుటుంబంలాగే టాటా ఏఐజీ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా జీవితపు అనిశ్చితుల్లో మొక్కవోని నిబద్ధతతో తోడుగా నిలుస్తుందని మరింత స్పష్టంగా తెలియజేస్తుంది" అని టాటా ఏఐజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆఫ్ మార్కెటింగ్ శేఖర్ సౌరభ్ తెలిపారు.

## గౌరవనీయ కంపెనీల ఫార్చ్యూన్ జాబితాలో టీసీఎస్

TATA CONSULTANCY SERVICES
tcs

ముంబై : 2025కి గాను 'ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయ కంపెనీల'కు సంబంధించి ఫార్చ్యూన్ మ్యాగజైన్ రూపొందించిన జాబితాలో ఐటీ సేవలు, కన్సల్టింగ్ మరియు బిజినెస్ సొల్యూషన్స్లో అంతర్జాతీయ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) చోటు దక్కించుకుంది. క్లయింట్ల అవసరాలకు అనుగుణమైన ఆవిష్కరణలు, ఉద్యోగులకు ప్రాధాన్యమిచ్చే సంస్కృతిని పెంపొందింపచేయడం, ఏఐ మరియు కొత్త తరం సామర్థ్యాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా దీర్ఘకాలికంగా సంబంధిత వర్గాలకు ప్రయోజనం చేకూర్చడంలో టీసీఎస్ సామర్థ్యాలకు ఈ గుర్తింపు నిదర్శనంగా నిలుస్తుంది. "ఈ ఏడాది వరల్డ్స్ మోస్ట్ అడ్మైర్డ్ కంపెనీల జాబితాలో పలు ప్రతిష్టాత్మక కంపెనీలు చోటు దక్కించుకోవడం సంతోషకరమైన విషయం. నిలకడగా ఈ గుర్తింపును దక్కించుకునేలా రాణిస్తుండటం వాటి సమర్థతకు నిదర్శనం. అలాగే అవి పాటించే అత్యుత్తమ ప్రమాణాలు, సమస్యలను ఎదుర్కొని నిలబడగలిగే సత్తా, సవాళ్లతో కూడుకున్న గ్లోబల్ వ్యాపార పరిస్థితుల్లో ఒక విజన్తో పురోగమించగలిగే సామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది" అని ఫార్చ్యూన్ ఎడిటర్ ఇన్ చీఫ్ అలిషన్ షాన్టెల్తె లిపారు.

## గూగుల్‌తో జాగిల్ భాగస్వామ్యం




హైదరాబాద్ : ప్రముఖ బి2బి సాస్ ఫిన్ టెక్ కంపెనీ జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్, భారతదేశంలో టెక్ దిగ్గజం యొక్క ప్రత్యేక పంపిణీ భాగస్వామి అయిన రెడింగ్టన్ (ఇండియా) లిమిటెడ్ ద్వారా స్మార్ట్ ఎంప్లాయీ పర్చేజ్ ప్రోగ్రామ్ను ప్రవేశపెట్టడానికి గూగుల్ తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ చొరవ జాగిల్ ప్రస్తుత ఉద్యోగి ప్రయోజనాల ప్రోగ్రామ్కు అనుబంధంగా ఉంటుంది మరియు వ్యాపారాలు ఉద్యోగి నిశ్చితార్థాన్ని మెరుగుపరచడంలో మరియు వినూత్న లీజింగ్ ఎంపికల ద్వారా ఖర్చులను మెరుగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. ఈ ప్రోగ్రామ్ వ్యాపారాలు తమ కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సురక్షితమైన, ఖర్చు-సమర్థవంతమైన మరియు స్కేలబుల్ పరిష్కారాలను అందిస్తుంది,
ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, జాగ్లే మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ అవినాష్ గోడి?ండి మాట్లాడుతూ, "జాగ్లేలో, సంస్థలు ఖర్చులు మరియు కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి వీలు కల్పిస్తూ ఉద్యోగి అనుభవాన్ని సరళీకృతం చేసే మరియు మెరుగుపరిచే పరిష్కారాలను నిరంతరం ఆవిష్కరించడానికి మేము కట్టుబడి ఉన్నాము. రెడింగ్టన్ ద్వారా గూగుల్ తో మా భాగస్వామ్యం ఈ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మరియు యజమానులు మరియు ఉద్యోగులు ఇద్దరికీ ఎక్కువ విలువను అందించాలనే మా లక్ష్యాన్ని బలపరుస్తుంది. స్మార్ట్ ఎంప్లాయీ పర్చేజ్ ప్రోగ్రామ్ తో, మేము వ్యాపారాలకు ఖర్చు-సామర్థ్యం, భద్రత మరియు సజావుగా పరిపాలనను మిళితం చేసే సమగ్ర పరికర నిర్వహణ పరిష్కారాన్ని అందిస్తున్నామన్నారు.

## 28న ప్రాచయ్ క్యాపిటల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ప్రారంభం




హైదరాబాద్: ఆర్బిఐ-నమోదిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ - ఇన్వెస్ట్మెంట్ అండ్ క్రెడిట్ కంపెనీ అయిన ప్రాచయ్ క్యాపిటల్ లిమిటెడ్, ?100 కోట్ల వరకు సేకరించడానికి దాని సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్ నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూను ప్రకటించింది. ఈ ఇష్యూ ఫిబ్రవరి 28, 2025న ప్రారంభమై మార్చి 13, 2025న ముగుస్తుంది.
ఈ విషయం గురించి ప్రచయ్ క్యాపిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష్ మురళీధర్ లఖోటియా మాట్లాడుతూ, "ఈ ఎన్సిడి ఇష్యూ ప్రాచయ్ క్యాపిటల్ విస్తరణ వ్యూహంలో కీలకమైన అడుగు. నిర్మాణాత్మక కార్పొరేట్ రుణాలు మరియు ప్రైవేట్ రుణ సాధనాలలో పెట్టుబడిపై మా దృష్టితో, బలమైన ఆర్థిక ప్రొఫైల్ను కొనసాగిస్తూనే మా పెట్టుబడిదారులకు బలమైన మరియు స్థిరమైన రాబడిని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## బౌల్ట్ - ముస్టాంగ్ భాగస్వామ్యం




బౌల్ట్ ఆడియో కొత్త శ్రేణి అధిక-పనితీరు గల ఆడియో ఉత్పత్తులను పరిచయం చేస్తూ ఫోర్డ్ ముస్టాంగ్తో తన సహకారాన్ని కొనసాగిస్తోంది. ఈ తాజా ప్రయోగం వారి మునుపటి భాగస్వామ్య విజయంపై ఆధారపడింది, భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ ఆడియో మార్కెట్లో బౌల్ట్ యొక్క స్థానాన్ని మరియు వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికతను తీసుకురావడానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. బౌల్ట్ x ముస్టాంగ్ కలెక్షన్ముస్టాంగ్ క్యూ, ముస్టాంగ్ డైనో మరియు ముస్టాంగ్ టార్క్ (రెండు కొత్త రంగుల్లో) అందుబాటులో ఉన్నాయి. వెబ్సైట్లో ప్రత్యేక లాంచ్ ఆఫర్లతో ధర రూ.1299 నుండి ప్రారంభమవుతుంది.
ముస్టాంగ్తో బౌల్ట్ యొక్క సహకారం మార్కెట్లో దాని స్థానాన్ని గణనీయంగా బలోపేతం చేసింది, బ్రాండ్ గుర్తింపు మరియు వ్యాపార వృద్ధికి దారితీసింది. బోల్ట్ సహ వ్యవస్థాపకుడు మరియు సిఈఓవరుణ్ గుప్తా మాట్లాడుతూ "భారతదేశం యొక్క ఆడియో వేరబుల్స్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది మరియు ఆకాంక్షించే, అధిక-నాణ్యత గల S ఉత్పత్తులకు ఆవిష్కరణలతో నడిపించడానికి మరియు సరిపోలని ఆడియో అనుభవాలను అందించడానికి ఒక అవకాశంగా చూస్తాము. మా విస్తరించిన ముస్టాంగ్ భాగస్వామ్యం మా పోర్ట్ ఫోలియోను బలోపేతం చేస్తుంది మరియు TWS విప్లవంలో మమ్మల్ని అగ్రగామిగా ఉంచుతుంది. మా ఎంగేజ్మెంట్లో 90% డిజిటల్ అయినందున, ప్రజలు బౌల్ట్ కోసం శోధించినప్పుడు, ఈ లాంచ్ ఆధిపత్యం చెలాయించేలా మేము నిర్ధారిస్తాము. ముస్టాంగ్ క్యూ, డైనో మరియు టార్క్ భారతదేశం యొక్క పోటీ ఆడియో మార్కెట్లో స్థిరమైన వృద్ధి కోసం మా ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచాయి" అన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025



## అన్ని ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు? ఢిల్లీలో తొక్కిసలాట ఘటనపై హైకోర్టు ప్రశ్న

ఢిల్లీ: దేశ రాజధానిలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కేంద్రం, భారత రైల్వేపై బుధవారం ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పరిమితికి మించి టికెట్లను ఎందుకు విక్రయించారని ప్రశ్నించింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు నివారించేందుకు భద్రత చర్యలు, రైలు బోగీల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే నిబంధనల అమలు కోరుతూ దాఖలైన పిటిషన్పై హైకోర్టు విచారణ జరిపింది."కోచ్లలో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలను అమలు చేయడంలోనూ, టికెట్ లేకుండా ప్రవేశించే వ్యక్తులకు జరిమానా విధించేలా మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చిన్నవిషయాలను సరిగా అమలు చేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేదికాదుకదా. సరే.. రద్దీ సమయంలో పరిమితి కంటే ఎక్కువమందిని అనుమతించామనుకుందాం. మరి దానికి తగ్గట్టుగా సీటింగ్ సామర్థ్యాన్ని పెంచాలి కదా. ఆ విషయంలో నిర్లక్ష్యం జరిగినట్లు కనిపిస్తోంది. ప్రయాణికులకు జారీ చేసిన టిక్కెట్ల సంఖ్య.. సీట్ల సంఖ్యను ఎందుకు మించిపోయింది?" అని ప్రశ్నించింది.

రైల్వే తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ పరిస్థితికి సంబంధించి అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని చెప్పారు. ఇక ఈ కేసులో తదుపరి విచారణ మార్చి 26న జరగనుంది. కుంభమేళా కు ప్రయాణికులు పోటెత్తడంతో గతవారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్ఫాంపై ప్రయాగ్రాజ్ ఎక్స్ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్ ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు.





## ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన రాంలీలా మైదాన్

- నేటి మధ్యాహ్నం 12.05కి ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణస్వీకారం
- కొత్త సీఎం చేత ప్రమాణం చేయించనున్న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్
- 30 వేల మంది కూర్చునేలా ఏర్పాట్లు.. రాంలీలా మైదాన్ వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ భద్రత

న్యూఢిల్లీ : దేశ రాజధాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి సంబంధించి రాంలీలా మైదానం ముస్తాబైంది. ఏర్పాట్లను భారతీయ జనతా పార్టీ పూర్తి చేసింది. భద్రతా కారణాలతో గ్రౌండ్ ను స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ హస్తగతం చేసుకుంది. రేపు మధ్యాహ్నం 12. 05 గంటలకు సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కొత్త సీఎం చేత చేయించనున్నారు. రాంలీలా మైదానంలో సుమారు 30 వేల మంది కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాటు చేశారు. అలాగే, మూడు పెద్ద స్టేజీలతో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేయగా.. మెయిన్ స్టేజీ మీద ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ సీఎం కూర్చోనున్నారు. అలాగే, సెకండ్ స్టేజీపై మత పెద్దల కోసం ఏర్పాటు చేయగా.. ఢిల్లీకి చెందిన ప్రస్తుత ఎంపీలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు మూడవ వేదికపై కూర్చుంటారు. గురువారం ఉదయం 11:15 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రమాణోత్సవ కార్యక్రమం క్లోజ్ కానుంది. ఈ ఈవెంట్ కు సినీ తారలు, ఇతర వీఐపీలకు సీటింగ్ ఏర్పాట్లు చేశారు. అయితే, ఈరోజు మధ్యాహ్నం బీజేఎల్పీ సమావేశం కాబోతుంది. బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఎల్పీని ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. దీంతో ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరు అనే దానిపై క్లారిటీ వస్తుంది. ఈ భేటీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో పాటు ఢిల్లీ బీజేపీ ఎంపీలు కూడా పాల్గొనే అవకాశం ఉంది. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ను ఎమ్మెల్యేలు అందరు కలవనున్నారు. ఇప్పటికే సీఎం ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్లను కమలం పార్టీ నియమించింది.

## బీజేపీ కొత్త పేర్లను ఓటర్ల జాబితాలో చేర్పిస్తోంది

- రాష్ట్రాల ఇన్ చార్జులతో భేటీ.. ఖర్గే కీలక వ్యాఖ్యలు
- బిజెపి మోసాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలి
- క్షేత్రస్థాయికి వెళ్లేనే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయి
- సిఈసీ ఎంపికలో ప్రతిపక్ష నేతకు విలువే లేకుండా చేశారని ఆగ్రహం
- అమెరికా విధించిన సుంకాలను వ్యతిరేకించని ప్రధాని



న్యూఢిల్లీ: రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నుంచి కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటోంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో పార్టీ నేతలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తోంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికలను దగ్గరుండి పరిశీలించారు కాంగ్రెస్ పెద్దలు. ఈ క్రమంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. తాజాగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్చార్జుల సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారాయన. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల ఫలితాలకు బాధ్యత మీరే వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో బీజేపీ కొత్త పేర్లను ఓటర్ల జాబితాలో చేర్పిస్తోందన్నారు. ఈ తరహా మోసాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలని సూచించారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపికలో ప్రతిపక్ష నేతకు విలువే లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఖర్గే. ఇకపై బూత్ స్థాయి వరకు ఇన్చార్జులు వెళ్లి కష్టపడి పని చేయాలన్నారు. బూత్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్చార్జిలదేనని తేల్చి చెప్పారు. పార్టీ అనుబంధ విభాగాలను భాగస్వామ్యం చేసుకుంటూ సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లేనే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయన్నారు కాంగ్రెస్ చీఫ్. పార్టీకి ఉపయోగపడే కార్యకర్తలను గుర్తించాలన్నారు. పార్టీలో చేర్చుకునే నేతల విషయంలో తొందరపాటు ఏ మాత్రం వద్దన్నారు. పార్టీ భావజాలంతో ఏకీభవించే వారిని మాత్రమే చేర్చుకోవాలన్నారు. లేదంటే రేపటి రోజున గెలిచిన ఆయా నేతలు పార్టీ విడిచి వెళ్లే అవకాశముందని గుర్తు చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం నేపథ్యంలో వచ్చిన ఫీడ్ బ్యాక్ నేపథ్యంలో నేతలను హెచ్చరించారు పార్టీ చీఫ్. బుధవారం ఢిల్లీలోని పార్టీ కార్యాలయం ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారాయన. కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులను తీసుకు రావాలన్నారు. బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, కష్ట సమయాల్లో పని చేసినవారిని దూరం పెట్టకూడదన్నారు. కొత్తగా వచ్చినవారు తొందరపడి వేరే పార్టీలోకి వెళ్తే మొదటికే నష్ట వస్తుందన్నారు. అలాంటి వారికి దూరంగా ఉండాలని పదేపదే ప్రస్తావించారు. మార్పు కోసం ఢిల్లీ ప్రజలు ఓటు వేశారన్నారు. వనరులు లేకపోయినా పోరాటం చేయడంలో రాష్ట్ర నాయకత్వం చేసిన కృషిని మరువలేమన్నారు.

రాబోయే ఐదేళ్ల ప్రజలకు సంబంధించిన అంశాలను నేతలు లేవనెత్తాలన్నారు. పనిలో పనిగా అమెరికా నుంచి భారతీయులను అవమానకర తీరిలో పంపడం ఆపడాన్ని ఆక్షేపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్రమోదీ విఫలమయ్యారన్నారు. అమెరికా విధించిన సుంకాలను వ్యతిరేకించడంలో ప్రధాని సైలెంట్ ఉండటాన్ని తూర్పారబట్టారు. ఇది దేశానికే కాకుండా భారతీయులందరినీ అవమానించడమేనన్నారు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే.

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతి



బలాఘాట్: మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో మావోయి స్టులు, పోలీసులకు మధ్య ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఎన్ కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందినట్లుగా పోలీసులు వెల్లడించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వందలాది మంది మావోయిస్టులు ఎన్ కౌంటర్లలో హతమవుతున్నారు. మధ్యప్రదేశ్‌లోనూ తాజాగా ఎన్ కౌంటర్ ఘటన చోటుచేసుకోవడం కలకలం రేపింది. చత్తీస్ గడ్ రాష్ట్రంలోని అబూజ్ మడ్ అటవీ ప్రాంతం సుక్మా, దంతేవాడ, నారాయణపూర్, కాంకేర్, బస్తర్ జిల్లాల ప్రాంతాల్లో, మరికొంత భాగం ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గడ్, మహారాష్ట్ర ప్రాంతాల్లోని దండకారణ్యంలో ఉంది. చత్తీస్ గఢ్ అడవులకు సరిహద్దు రాష్ట్రంగా లేనప్పటికి మధ్యప్రదేశ్ లోనూ మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు అడపదడపా వెలుగుచూస్తున్నాయి. మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాలో 2022, 2023 సంవత్సరాల్లోనూ పలు ఎన్ కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. మరోవైపు చత్తీస్ గఢ్ లో మావోయిస్టులు ఏరివేత ఆపరేషన్లలో భాగంగా గత ఏడాది జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో 287మంది మావోయిస్టులు చనిపోగా..ఈ ఏడాదిలో 40 రోజుల్లోనే 89 మంది మావోయిస్టులు మరణించడం గమనార్హం.

## ఖైదీలకూ మహాకుంభమేళా గంగా స్నానం!



ప్రయాగ్‌రాజ్: అరుదుగా 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే మహాకుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా కోట్ల మంది భక్తులు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేరాలు, పాపాలు చేసిన ఖైదీ లు సైతం అయ్యే మేం కూడా మహాకుంభమేళాకు వెళితే బాగుండనుకోవడం సహజం. వారి కోరికను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తుంది. అయితే ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా మహాకుంభమేళా గంగా స్నానం చేసే అవకాశం కల్పిస్తుంది. ఉత్తర్ ప్రదేశ్ వ్యాప్తంగా 75 జైళ్లలోని 90 వేలకు పైగా ఖైదీలకు ప్రయాగ్ రాజ్ గంగా జలాలతో స్నానం చేసే అవకాశం కల్పిస్తామని అధికారుల వెల్లడించారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పవిత్ర జలాలను సేకరించి.. ఆయా జైళ్లకు తరలిస్తామని జైలు శాఖ అధికారులు తెలిపారు. యూపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పుణ్య స్నానాలు చేయాలనుకున్న ఖైదీలు సంబర పడుతున్నారు. ఏదీ లేని చోట ఎంతోకొంత ఉత్తమమే కదా అన్నట్లుగా ప్రత్యక్షంగా కుంభమేళకు వెళ్లలేకపోయినప్పటికి జైళ్లోనే ఉండి ఇక్కడకు వచ్చు త్రివేణి సంగమం పవిత్ర జలాల్లో పుణ్యస్నానాలు చేసి మమ అనిపించుకోవడం మంచిదనుకుంటు పవిత్ర జలాల కోసం ఎదురుచూస్తున్నారు.

## ఉగ్రవాదానికి మేము బాధితులం

- ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం హాస్యాస్పదం
- ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్




న్యూఢిల్లీ: అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్పై అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్కు ఓ దురలవాటు. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దాని బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతు న్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. "ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు" అని పాక్ మంత్రికి హితవు పలికారు.

జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. "కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది" అని సోదాహరణంగా పాక్కు మొట్టికాయలు వేశారు.

కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు.

ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

## ఢిల్లీ నూతన సీఎంగా
# రేఖా గుప్తా!

- భారతీయ జనతా పార్టీ అనూహ్య నిర్ణయం
- గురువారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం
- పార్టీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యేల సమావేశం
- పరిశీలకుల సూచనలతో రేఖాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమాచారం
- ప్రమాణ స్వీకారానికి 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు
- ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు, అధిష్టాన పెద్దలు హాజరు
- ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొననున్న ఏపి సిఎం, డిప్యూటీ సిఎంలు
- బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి సిఎంలు హాజరయ్యే అవకాశం



ఢిల్లీ : దిల్లీ నూతన సీఎంగా రేఖ గుప్తాను ఎంపిక చేస్తూ భారతీయ జనతా పార్టీ అనూహ్య నిర్ణయం తీసుకుంది! ఆమెను పార్టీ శాసనసభాపక్ష నేతగా దిల్లీలో జరిగిన భేటీలో బీజేపీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం ఆమె ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలు బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. అధిష్ఠాన పరిశీలకులుగా విశంకర్ ప్రసాద్, ఓం ప్రకాశ్ ధన?డ్ హాజరయ్యారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం రేఖా గుప్తా పేరును ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా అంగీకరించారు. ఈ విషయాన్ని అధిష్ఠానానికి తెలిపారు. నూతన ముఖ్యమంత్రికి పార్టీ అధిష్ఠానం శుభాకాంక్షలు తెలిపింది.

**ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు**

ఫిబ్రవరి 20న (గురువారం) మధ్యాహ్నం గంటలకు దిల్లీ కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్లీలా మైదాన్లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణస్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనుంది. 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్రమంత్రులు, బీజేపీ అగ్రనేతలు మెగా ఈవెంట్కు రానున్నారని తెలుస్తోంది. ఈనెల 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ భారీ విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇప్పటిదాకా తెలియరాలేదు. దిల్లీ కొత్త సీఎంగా రేఖను ప్రకటించే ముందు మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపించింది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్పై విజయం సాధించారు. కాగా రేఖా గుప్తాకు గతంలో ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేసిన అనుభవం లేదు. కానీ రాజకీయంగా ఆమెకు సుదీర్ఘ అనుభవం ఉంది. విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పితంపుర, షాలీమార్ బాగ్ ప్రాంత ప్రజలకు సుపరిచితురాలు. స్థానికంగా పార్కుల అభివృద్ధికి ఆమె ఎంతగానో కృషిచేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. రేఖాగుప్తా కుటుంబానికి సంఘ్ నేపథ్యం ఉండటం ఆమెకు కలిసొచ్చింది. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించిన ఆమె ఆ తర్వాత బీజేపీలో చేరారు. పితంపుర కౌన్సిలర్గా, షాలీమార్ బాగ్-బి నుంచి కార్పొరేటర్గా ఎన్నికయ్యారు. స్థానిక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలు. ఢిల్లీ ప్రాంతంలో పార్టీ వాయిస్ను గట్టిగా వినిపించే నేతల్లో ఆమె ఒకరు.

**బీజేపీ బంపర్ విక్టరీ**

ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. ఏకంగా 48 స్థానాల్లో విజయదుందుభి మోగించి, 27 ఏళ్ల తర్వాత తిరిగి అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. 2020లో 62 స్థానాల్లో గెలుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ, ఈసారి ఏకంగా 40సీట్లు కోల్పోయి 22కే పరిమితమైంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. ఆప్ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా లాంటి నేతలు ఓటమి పాలయ్యారు.

**సీఎంతో పాటు ఆరుగురు**

ముఖ్యమంత్రితో పాటు ఆరుగురు మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారని, ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు పర్వేష్ వర్మ చేపడతారని తెలుస్తోంది. ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 70 స్థానాలకు 48 సీట్లు గెలుచుకుని విజయబావుటా ఎగురవేసింది. రెండు సార్లు అధికారంలో ఉన్న ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది.

### భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా
## బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ..

దేశ నిర్మాణానికి తొలి అడుగు ఓటింగ్ అని.. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఎలక్టర్గా మారాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎల్లప్పుడూ ఓటర్లు ఓటు వేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఎన్నికల చట్టాలు, నియమాలు అందులో జారీ చేసిన సూచనల ప్రకారం, భారత ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ ఓటర్లతో ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.

## కన్నడ సీఎంకు లోకాయుక్త పోలీసులు క్లీన్ చిట్

- ఖరీదైన భూములకు తన భార్యకు దక్కేలా సిద్ధరామయ్య చేశారంటూ ఆరోపణలు
- అభియోగాలపై తగిన ఆధారాలు లేవన్న లోకాయుక్త పోలీసులు
- ఇప్పటికే సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్ కొట్టేసిన కోర్టు



బెంగళూరు: మైసూరు అర్బన్ డవలప్మెంట్ అథారిటీ భూముల కేటాయింపు కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయన భార్య బీఎం పార్వతి, మరో ఇద్దరికి ఊరట లభించింది. వీరికి లోకాయుక్త పోలీసులు క్లీన్ చిట్ ఇచ్చారు. ముడో కుంభకోణంలో వీరికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన తుది నివేదికను దర్యాప్తు అధికారులు హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసులో సిద్ధరామయ్య, బీఎం పార్వతితో పాటు సిద్ధరామయ్య బావమరిది మల్లికార్జున స్వామి, ల్యాండ్ ఓనర్ దేవరాజు నిందితులుగా ఉన్నారు. "ఈ కేసులో మొదటి నిందితుడి నుంచి నాలుగవ నిందితుడి వరకూ వచ్చిన అభియోగాలపై తగిన ఆధారాలు లేవు. తుది రిపోర్టు హైకోర్టుకు సమర్పిస్తున్నాం" అని లోకాయుక్త పోలీసులు.. 'ముడా' కేసు ఫిర్యాదుదారు, యాక్టివిస్ట్ స్నేహమయి కృష్ణకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్ను కర్ణాటక హైకోర్టు ఇటీవల కొట్టివేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

**ముడా కేసు ఏమిటి**

బీఎం పార్వతి నుంచి డవలప్మెంట్ కోసం ముడా స్వాధీనం చేసుకున్న భూములకు కొన్ని రెట్లు విలువైన భూములను ఆమె పొందారన్నది ఈ కేసులో ఉన్న ప్రధాన అభియోగం. ఖరీదైన భూములకు తన భార్యకు దక్కేలా సిద్ధరామయ్య చేశారంటూ సమాచార హక్కు చట్టం కింద టీజే అబ్రహం, ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు. వారి అభ్యర్థన మేరకు కేసు విచారణకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ అనుమతి మంజూరు చేశారు. దీంతో ముడా కేసు సంచలనమైంది. దీంతో కేసు దర్యాప్తును లోకాయుక్త పోలీసులకు అప్పగించారు.

## యుద్ధం మొదలు పెట్టాల్సింది కాదు

- జెలెన్ స్కీపై భగ్గుమన్న ట్రంప్..!
- యుద్ధం మొదలుకావడానికి ఉక్రెయినే కారణమని ఆరోపణ
- పోరు మొదలుకావడానికి ముందే సంధి చేసుకొని ఉండాల్సింది



వాషింగ్టన్ : రష్యాతో యుద్ధానికి ఉక్రెయినే అసలు కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. దండయాత్ర మొదలు కాకముందే రష్యాతో ఒప్పందం చేసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆయన ఫ్లోరిడాలోని తన భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

తాజాగా సౌదీలో మొదలైన శాంతిచర్చల్లో కీవ్ను భాగం చేయకపోవడంపై వస్తున్న విమర్శలను కొట్టి పారేశారు. "యుద్ధాన్ని ముగించే శక్తి నాకుందని అనుకుంటున్నాను. ఇప్పటివరకు అంతా సజావుగానే జరుగుతోంది. 'మంచిది.. మమ్మల్ని ఆహ్వానించలేదు' అన్న వ్యాఖ్యలను నేను విన్నాను. సరే.. నువ్వు అక్కడ మూడేళ్ల నుంచి ఉన్నావు. నువ్వే ఈ మూడేళ్లలో యుద్ధాన్ని ముగించాల్సింది. అసలు నువ్వు దీనిని మొదలు పెట్టుండాల్సింది కాదు. మీరే ఓ డీల్ చేసుకొని ఉండొచ్చు.

నేను ఉక్రెయిన్ కోసం ఓ ఒప్పందం కుదర్చగలను. అది పోగొట్టుకొన్న దాదాపు మొత్తం భూమిని తిరిగి ఇప్పించగలను. ప్రజలు ఎవరూ చనిపోరు. ఏ నగరం నేలమట్టం కావాల్సిన అవసరం రాదు. ఒక్క ఇంటి పైకప్పు కూడా కూలదు. కానీ, వారు అలా జరగకూడదనుకొన్నారు" అని ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని ఉద్దేశించి అన్నారు. అతడి నేతృత్వంలో ఉక్రెయిన్ అతిపెద్ద విధ్వంస ప్రదేశంగా మారిపోయిందని మండిపడ్డారు.

అసలు ఆ దేశంలో ఎన్నికలు నిర్వహించాలని.. జెలెన్స్కీకి కేవలం 4శాతం మాత్రమే ప్రజామ ద్దతు ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ నెలాఖరులో తాను పుతిన్తో భేటీ అయ్యే అవకా శం ఉందని ఈసందర్భంగా ట్రంప్ వెల్లడిం చారు. రష్యా ఈ వినాశనం ఆపడానికి ఏదో చేద్దామనుకుంటోందని అభిప్రాయడ్డారు. ప్రతి వారం వేల మంది సైనికులు చనిపోతున్నారని గుర్తుచేశారు.

తాము దీనిని ముగించాలను కొంటున్నట్లు పేర్కొన్నారు. ఇది బుద్ధి తక్కువ యుద్ధమని ట్రంప్ అభివర్ణిం చారుసౌదీలో మొదలైన శాంతిచర్చలపై ఇటీవల జెలెన్స్కీ అసంతృప్తి వ్యక్తంచేసిన విషయం తెలిసిందే.

దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ ఉక్రెయిన్ను పక్కన పెట్టారన్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. దానితో సంప్రదింపులు జరుపుతామని పేర్కొన్నారు. "ఎవరినీ పక్కన పెట్టం. ఉక్రెయిన్తో పాటు మా ఐరోపా భాగస్వాములు, ఇతరులతోను చర్చలు జరుపుతాము" అని పేర్కొన్నారు.

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ రియాద్లో జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్రెయిన్ నాటోలో చేర్చే అంశంపై మాత్రం తాము ఎట్టి పరిస్థితుల్లో రాజీపడమన్నారు. అది తమ దేశ భద్రతకు ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు.

"నాటో సభ్యదేశ సైన్యాలైనా.. లేదా ఐరోపా సమాఖ్య కింద వచ్చే సేనలైనా.. దేశాల పతాకాలతో వచ్చే దళాలైనా సరే.. ఉక్రెయిన్లో మోహరించడాన్ని ఏమాత్రం ఆమోదించం" అని ఆయన తేల్చిచెప్పారు



# కేసీఆర్, రేవంత్‌పై ఈటల హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. అంతేకాదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్కు పట్టిన గతే కాంగ్రెస్కు కూడా అధికారం కోల్పోతుందన్నారు.
ఈటెల రాజేందర్. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని ఎంపీ ఈటల రాజేందర్ హితవు పలికారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

● సమ్మక్క-సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర ● చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ● ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతర పెట్టింది పేరు ● మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ● 30 లక్షలకుపై చిలుకు భక్తులు హాజరు ● దూరజపల్లి జాతరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణా రాష్ట్రంలో సమ్మక్క–సారక్క తరువాత దూరాజపలి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు. చరిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సూర్యపేట జిల్లా చివ్వేంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల జాతరను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయకమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు.ఆలయప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర పర్యాటక అభివృఎద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ నరసయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతరకు భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరను పురస్కరించుకుని ఐదు కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల అధిక రద్దీని ధృాఎష్టిలో ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. విజయవాడ వెళ్ళే వాహనాలను నర్కట్పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు, అలాగే విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారన్నారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవు

● ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా సెలవు
● మరో రోజు మాత్రం రాష్ట్రంలోని కేవలం కొన్ని జిల్లాల్లో మాత్రమే సెలవు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యార్థులకు సెలవులంటే చాలు ఎక్కడ లేని సంతోషం వస్తుంది. టీచర్స్ క్లాసెస్, హోం వర్క్ బాధలు తప్పుతాయని హమ్మయ్య అని అనుకుంటారు. సెలవులు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తుంటారు. అయితే ఫిబ్రవరి చివరి వారంలో రెండు రోజుల పాటు స్కూల్స్, కాలేజీలకు సెలవులు రానున్నాయి. మహా శివరాత్రి, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 26, 27 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవులను ప్రకటించింది.

**రెండు రోజుల సెలవులు...**

మహా శివరాత్రి (ఫిబ్రవరి 26): మహా శివరాత్రి పండుగ హిందువులకు ఎంతో ప్రత్యేకమైనది. ఈ పండుగ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది.
ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్( ఫిబ్రవరి 27): తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు ఎంపిక చేసిన జిల్లాల్లో జరుగుతాయి. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు ఫిబ్రవరి 27న ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

# మహిళలకు రాజ్యాధికారం దక్కేదెప్పుడు..?

● మహిళా బిల్లు పాసైనా..వివక్షతేనా? ● బీసీ మహిళలకు సబ్-కోటా కల్పించాలి
● మార్చి 18న ఢిల్లీలో సెమినార్ ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య అన్నారు. బి.సి మహిళకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్చి 18న ఢిల్లీలో ఓబిసి మహిళా సెమినార్ నిర్వహించాలని తెలంగాణ బి.సి మహిళ సంఘం కన్వీనర్ జయంతి ఆధ్వర్యంలో జరిగిన నేటి బి.సి మహిళా సమావేశంలో నిర్ణయించారు.
ఈ సందర్భంగా ఆర్.కృాఎష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంటులో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్–కోటా ఇవ్వాలని ఆర్.కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో లోక్ సభలో కూడా ఆమోదం పొందింది. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి.లంటే చిన్న చూపా? బి.సి సబ్ కోటా గురించి అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగం ఉన్న బి.సి.మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మహిళల పక్షపాతి అన్నీ రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆలోచిస్తున్నారు. బి.సి. మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లుపెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలకు రక్షణ కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేద చట్టం ,అత్యాచార, నిరోధక చట్టం, నిర్భయ చట్టం ,బాల్య వివాహాల నిరోధక చట్టం, దిశా చట్టం లాంటి 19 చట్టాలు వచ్చిన్నపటికి వారి పై అత్యాచారాలు తగ్గలేదు. పురుశాదిక్యత తగ్గలేదు మహిళల రక్షణ కోసం మరిన్ని చట్టాలు తేవలసిన అవసరం ఉందన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా ఇవ్వాలని కృాఎష్ణయ్య కోరారు. సంపూర్ణ మద్యపాన నిషేధం విదించినవుడే మహిళా ప్రగతి జరుగుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గుతాయి. మద్యపానాన్ని నిషేదించాలని అందులో మొదటి దశలో బెల్టుషావులు ఎత్తివేయాలని జాతీయ రహదారులు ప్రధాన రహదారిలో పక్కన ఉన్న మద్యం దుకాణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే రాత్ర ఏడు గంటల తర్వాత మద్యం దుకాణాలు మూసి వేయాలని కోరారు డ్రగ్స్ను పూర్తిగా మార్కెట్ నుంచి తొలగించాలని కోరారు.బీహార్ లో మద్యపాన నిషేధం విధించిన తర్వాత అత్యాచారాలు, హత్యలు తగ్గిపోయాయి. గతంలో మన రాష్ట్రంలో కూడా మద్యపాన నిషేధం అమలులో ఉన్నప్పుడు అత్యాచారాలు, హత్యలు, హింసాత్మక సంఘటనలు తగ్గాయి. మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్యపాన నిషేధం విదించాలని పెద్ద ఎత్తున ఉద్యమించాలని కృాఎష్ణయ్య పిలువునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేనంతగా మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నారు. బహిరంగంగా రోడ్లమీదనే తాగుతున్నారు, తూగుతున్నారు. ఈ పరిస్థితి అరికట్టకపోతే ఇంకా శాంతి–భద్రతలు చేజారి పోతుందన్నారు. మద్యపాన నిషేదం కోసం మహిళలు ఉద్యమించాలని పిలువునిచ్చారు. అలాగే స్త్రీలపై అత్యాచారాలు, హత్యలకు సినిమా రంగం కూడా తోడవుతుదన్నారు. సినిమాలలో అసభ్యకర అంశాలు ముఖ్యంగా నగ్న, అర్ధనగ్న, సెక్స్ ధృాఎశ్యాలు పూర్తిగా నిషేధించాలని కోరారు. కొన్ని సీరియల్స్, సోషల్ మీడియాలు కూడా వ్యాపార ధృాఎక్పథంతో సెక్స్ ప్రేరేపించే ధృాఎశ్యాలు ,మాటలు, డైలాగులను కొనసాగిస్తున్నారని వీటిని తొలగించాలని కోరారు. అట్టడుగు స్థాయి ప్రేక్షకులకు ముఖ్యంగా యువత సినిమా ప్రభావంతో ఒంటరి మహిళలపై అత్యాచారాలకు పాల్పడే స్థాయికి ధృాఎశ్యాలు పురిగొల్పు తున్నాయి నేటితరం సినిమాలు. సెక్సు సినిమాలు, నగ్న–అర్ధ నగ్న ధృాఎశ్యాలు యువతను చెడుదారి పట్టిస్తుందని విమర్శించారు. సమాజాన్ని ఈ అసభ్య సినిమాలే భ్రష్టు పట్టిస్తున్నయని విమర్శించారు. వీలైతే సినిమా ద్వారా ప్రేక్షకులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందిస్తూ, సమాజానికి మంచి చేసే విధంగా సినిమాలు రావాలి. సినిమా ద్వారా సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలపై సమరం చేసిన దర్శకుల లోటు ప్రస్తుత తరం సినిమా పరిశ్రమలో ఎక్కువ కనిపిస్తోంది. ఒక సాధారణ పౌరుని కంటే కూడా ఒక సినిమా ద్వారా లక్షల మంది యువతను ప్రభావితం చేసే సినిమా దర్శకులకు, హీరోలకు సామాజిక బాధ్యత అధికంగా ఉందని గమనించి సినిమాలు తీస్తే సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది. సినిమాలలో నైతిక, మానవ విలువలు పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు అదిరిపోయే న్యూస్ చెప్పింది. విజయవాడ రూట్లో ప్రయాణించే వారికి ప్రత్యేక రాయితీలను ప్రకటించింది ఆర్టీసీ యాజమాన్యం. లహరి–నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏకంగా 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. అలాగే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ డిస్కౌంట్ ఆఫర్ను ప్యాసింజర్లు ఉపయోగించుకోవాలని సంస్థ కోరింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ అఫీషియల్ వెబ్సైట్ ను సందర్శించాలని రిక్వెస్ట్ చేసింది. ఆర్టీసీ స్పెషల్ ఆఫర్ నేపథ్యంలో ఈ రూట్లో రాకపోకలు సాగించే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## నేడే ఎప్సెట్ నోటిఫికేషన్ : 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః టీజీ ఎప్సెట్ కోసం ఎదురుచూసే విద్యార్థులకు గుడ్ న్యూస్.ఫిబ్రవరి 20వ తేదీన టీజీ ఎప్సెట్–2025 నోటిఫికేషన్ను విడుదల చేయనున్నట్లు జేఎన్టీయూ హైదరాబాద్ ప్రకటించింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీ ఎప్సెట్ను జేఎన్టీయూ నిర్వహిస్తోంది. గురువారం నోటిఫికేషన్ రిలీజ్ చేసి, 25వ తేదీ నుంచి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు ప్రకటించారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ ను ఇతర వివరాలను నేడు వెబ్ సైట్ లో పొందుపర్చనున్నట్లు తెలిపారు.

# నాటుసారాను నిర్మూలిద్దాం...

## ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుకుందాం

● గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి ● బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి ● నాటు సారా తయారీ, వినియోగ నిర్మూలనే లక్ష్యం ● ఒంగోలులో 'నవోదయ - 2.0' ప్రారంభోత్సవంలో మంత్రులు కొల్లు రవీంద్ర, డా. స్వామి



సూర్యప్రతినిధి, ఒంగోలు : రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఇందుకోసమే 'నవోదయం–2.0' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాటు సారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నవోదయం–2.0' రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రారంభించిన ప్రతి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని కూడా ఒంగోలులో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మన దేశానికీ, రాష్ట్రానికీ యువతే అత్యంత ముఖ్యమైన సంపద అని మంత్రి వ్యాఖ్యానించారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. గతంలో 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామని చెప్పారు. ఆరు నెలల్లో నూరు శాతం గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, నాటు సారా వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని మంత్రి చెప్పారు. అభివృద్ధి పరంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించుకున్నామని చెప్పారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెట్టుబడులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పడుతున్న శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గృహ నిర్మాణం, గుంతలు రహిత రోడ్లు, ఉద్యోగ, ఉపాధిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించామని, తాజాగా రాష్ట్రాన్ని నవోదయం వైపు అడుగులు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు.

**ఈగల్ వ్యవస్థను ఏర్పాటు రూ.100 కోట్లను కేటాయింపు**
**– రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలశ్రీబాలవీరాంజనేయస్వామి**

మరో మంత్రి బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను నాటుసారా, డ్రగ్స్, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందుకే ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో రూ.100 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో మారుమూల ప్రాంతాల్లోని కాలేజీలలో కూడా డ్రగ్స్ దొరికిన సందర్భాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సమూలంగా మార్చడంపై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

**మత్తుకు యువత దూరంగా ఉండాలి...– ఒంగోలు శాసన సభ్యులు జనార్ధన్**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారికి సూచించారు. జిల్లాలో ఏ రూపంలోనూ మాదకద్రవ్యాలు లేకుండా చేసేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి సహకరించాలని విద్యార్థులకు చెప్పారు.

**నాటుసారా నిర్మూలన మనందరి బాధ్యత...**
**– మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీని పూర్తిస్థాయిలో నిర్మూలించడంపై ప్రభుత్వం దృష్టి సాధించిందన్నారు. డ్రగ్స్, నాటు సారా తయారీ, వినియోగాన్ని గుర్తిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు...**
**– ఎస్ఎన్‌పాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్**

సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, నాటు సారా వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తు ఆశలను, ఆరోగ్యాన్ని డ్రగ్స్, నాటు సారా దెబ్బతీస్తాయని చెప్పారు.

**మన ఆరోగ్యం...మన చేతుల్లోనే...– దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే ప్రభుత్వం నాటుసారా, ఇతర డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మన ఆరోగ్యం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత నాటు సారా, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

**నాటు సారా, గంజాయి, డ్రక్స్ నిర్మూలనకు చర్యలు**
**– జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నాటు సారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారీ కాకుండా సిబ్బంది దృష్టి సారించి నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులందరూసమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

**నాటు సారా, గంజాయి రవాణాపై నిఘా – జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ నాటు సారా, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు తెలియని వయసులో బానిసలై కొంత మంది యువత తమ ఆరోగ్యాన్ని, కెరియర్‌ను నాశనం చేసుకుంటున్నారని, కావున యువత డ్రగ్స్‌ను వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తెరిగి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి, నాటుసారా నిర్మూలన కొరకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ప్రాధాన్యాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**కౌన్సిలింగ్‌తో బయటపడ్డాం...**

గంజాయికి బానిస అయ్యి ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ప్రేమను కోల్పోయిన తమకు ఎక్సైజ్ అధికారులు కౌన్సిలింగ్ ఇప్పించారని, తిరిగి బాధ్యతాయుతమైన బిడ్డలుగా, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలుగా జీవించేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ముగ్గురు యువకులు సభా వేదిక సాక్షిగా వివరించారు.

**పోస్టర్లు ఆవిష్కరణ...**

నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ దిశగా ముద్రించిన పోస్టర్లను కూడా వారు ఆవిష్కరించారు. ఈ పాట రచించిన కడప జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా సత్కరించారు. నాటు సారా, ఇతర మాదక ద్రవ్యాలను తాము వినియోగించబోమని, సమాజంలోనూ ఎవరు వాటి బారిన పడకుండా తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు ద్రోహి జగన్

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతు ద్రోహి జగన్ అని, వైసీపీ పాలనలో ఏనాడూ అన్నదాతలను పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. మునిగిపోతున్న తన పార్టీని కాపాడుకోడానికి జగన్ వేస్తున్న పిల్లి మొగ్గలను ప్రజల గమనిస్తున్నారని, మరోసారి ఆయనను నమ్మే పరిస్థితే లేదని స్పష్టం చేశారు.
ఈ మేరకు బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో ఏనాడూ రైతులను పట్టించుకోలేదన్నారు. జగన్ అసమర్థ పాలన వల్ల గడిచిన 5 ఏళ్లలో ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించకుండా ముఖం చాటేసిన ఘనుడన జగన్ అని మండిపడ్డారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా... ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ధాన్యం బకాయిలను సీఎం చంద్రబాబు చెల్లించారని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలోనే మిర్చి కనీస ధర 7 వేలుగా నిర్ణయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ధర నిర్ణయంపై అప్పట్లోనే రైతులు ఆందోళనకు దిగినా జగన్ పట్టించుకోలేదని, చివరకు మిర్చి ధరలు పడిపోయినా కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు వ్యతిరేకిగా, ద్రోహిగా ముద్రపడిన జగన్ ను ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి తగిన గుణపాఠం చెప్పారన్నారు. జగన్ అసమర్థతను గ్రహించిన వైసీపీ నేతలు ఒక్కొక్కరిగా వైసీపీని వీడిపోతున్నారన్నారు. దీంతో చేసేదేమీ లేక, పార్టీని కాపాడుకోడానికి రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ మిర్చి రైతుల పరామర్శ పేరుతో కొత్త డ్రామా తెర తీశారన్నారు. జగన్ నమ్మే పరిస్థితిలో రైతులే కాదు వైసీపీ నేతలే లేరన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని ఎన్నికల అధికారులు హెచ్చరించినా, నియంతలా గుంటూరు మిర్చి యార్డుకెళ్లి నానా యాగీ చేశారన్నారు. జగన్ కు ప్రజాసామ్యంపైనా, చట్టాలపైనా గౌరవం లేదని మంత్రి సవిత ఆ ప్రకటనలో మండిపడ్డారు

# ఆదరణ-3 పథకాన్ని మళ్ళీ తెస్తున్న సీఎంకు ధన్యవాదాలు

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వెనుకబడిన తరగతుల కుల వృాఎత్తులను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఆదరణ–3 పథకాన్ని పునరుద్ధరిస్తున్నందుకు,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటనలో బీసీ సమాజం తరవున సీఎం చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈసారి ఈ పథకం ద్వారా వృాఎత్తిదారులకు మరింత మేలు జరిగేలా రూపొందించి,నిర్దిష్ట ప్రణాళిక ద్వారా పకడ్బందీగా అమలు చేసేలా అధికారులను ఆదేశించాలన్నారు. ప్రతి కులవృాఎత్తికి ఆధునికతను జోడించి, పని సులభతరం చేయడంతో పాటు,ఆదాయాన్ని పెంచేలా కొత్త పరికరాలను అందించాలన్నారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆధునిక ఉపకరణాలను సమీకరించి,ఎంపిక చేస్తున్న లబ్ధిదారులందరికీ అందించి,వాటిని కచ్చితంగా వాడుకునేలా, ఆదాయాన్ని పెంచుకునేలా ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. పనిముట్ల వాడకం పైన,రుణ సదుపాయాలకు సంబంధించిన అంశాల పైన,వృాఎత్తి కార్మికులకు సంపూర్ణ అవగాహన కలిగించేందుకు రాష్ట్రస్థాయిలోనూ,ప్రతి జిల్లా స్థాయిలోనూ అవగాహన సదస్సుల పేరిట వర్క్ షాపులు ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్,వివిధ కుల కార్పొరేషన్ల ద్వారా వృాఎత్తిదారులకు సబ్సిడీ రుణాలు అందించి, వారి ఆర్థికాభివృాఎద్ధికి తోడ్పడాలన్నారు. ఎన్నికల హామీ మేరకు ఏడాదికి రూ 30,000 కోట్లు,సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధులను బీసీ సంక్షేమ శాఖకు కేటాయించాలన్నారు. అలాగే బీసీల స్వయం ఉపాధికి రూ:10 వేల కోట్లు, వృాఎత్తిదారులకు సంబంధించిన ఆదరణ–3 పథకాన్ని పునరుద్ధరించి, దానికి రూ:5 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలన్నారు. ఆయా కులాల వారి జనాభా మరియు పేదరికాల దామాషా మేరకు అన్ని బీసీ కుల కార్పోరేషన్లకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేసన కోరారు. యాదవులు /కురబలకు అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం జరిగేలా,రాయితీలతో గొర్రెల యూనిట్లను, బీమా సౌకర్యంతో సహా అందించాలన్నారు. చేనేత కుటుంబాలకు వారి ఉత్పత్తులపై జీఎస్టి లేకుండా,పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు–హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ చేదోడుగా ఉండాలన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు రు:25వేల గౌరవ వేతనంతో పాటు, షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని వారు కోరారు. వడ్డెరలకు క్వారీల్లో 20 శాతం రిజర్వేషన్లతో రాయల్టీగా, సీనరీ చార్జీలో మినహాయింపు ఇవ్వాలన్నారు. రజక వృాఎత్తిదారుల ఇస్త్రీ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు, ఆయా ప్రాంతాలకు తగినట్లు ధోబి ఘాట్లు ఆధునిక హంగులతో నిర్మించాలన్నారు. స్వర్ణకార వృాఎత్తిదారుల ఆర్థికాభివృాఎద్ధి కోసం రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో స్వర్ణకార ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. బీసీలకు ఇకపై శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు, గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపుల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినందుకు శంకరరావు సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆలపాటికి అత్యధిక మెజారిటీ రావాలి



అమరావతిబాపట్లరేపల్లె– : ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను విద్యావంతులందరూ అత్యధిక మెజారిటీ గెలిపించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలువునిచ్చారు. బాపట్ల జిల్లా వేమూరు, బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో సహచర మంత్రి కొలుసు పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నరేంద్రవర్మలతో కలిసి మంత్రి గొట్టిపాటి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లయిన పలువురు పట్టభద్రులతో గొట్టిపాటి సమావేశం నిర్వహించారు. ఏడు నెలల కూటమి పాలనలో ఎన్నో చేశామని.. డీఎస్సీ, తల్లికి వందనం వంటి వాటిని ప్రాధాన్యతా క్రమంలో వచ్చే విద్యా సంవత్సరంలో ఇస్తామని ప్రకటించారు. అదే విధంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ ల ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ విప్లవానికి వేదిక అవుతుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రాయలసీమతో పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఏర్పాటు చేసే పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు అన్నదాతలకు ఆదాయం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే పట్టభద్రులందరూ కలిసి ముగ్గురు టీడీపీ ఎమ్మెల్సీలను గెలిపించారని గుర్తు చేశారు. అదే విధంగా ఆలపాటికి కూడా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి అత్యధిక మెజారిటీ రావాలని ఆకాంక్షించారు. విద్యావంతులు కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓటేసి బలపరచాలన్నారు.
విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా... : ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులను జగన్మోహన్ రెడ్డి అవమానించడమే కాకుండా.. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత దుర్మార్గపు పాలనతో జగన్మోహన్ రెడ్డి భావి తరాలకు ఎంతో నష్టం చేశాడన్నారు. టీడీపీ హయాంలో 80 శాతంపైగా పూర్తైన పోలవరం ప్రాజెక్ట్ ను మిగిలిన 20 శాతం కూడా పూర్తి చేయలేక పోయాడని ఆరోపించారు. ధాన్యం సేకరణ, చెల్లింపుల్లోనూ వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతో ఇబ్బంది పెట్టిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం... భావి తరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ ను మరలా పునర్నిమిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. రూ.50 వేల కోట్లతో రాజధాని అమరావతిలో మౌలిక వసతుల ఏర్పాట్లను మరలా ప్రారంభించామన్నారు. వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయి పడిన రూ.1,674 కోట్లను అన్నదాతలకు కూటమి సర్కారే చెల్లించిందని మంత్రి వెల్లడించారు.
సంక్షేమ పెన్షన్లను వెయ్యి పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందని గొట్టిపాటి ఎద్దేవా చేశారు. అదే విధంగా ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు సీఎం చంద్రబాబు చొరవతోనే రాష్ట్రానికి దక్కిందన్నారు. ఒక్క అవకాశానికే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్... మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ ను దేవుడు కూడా కాపాడలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించి., తద్వారా రాష్ట్ర అభివృాఎద్ధికి సహకరించాలని మంత్రి గొట్టిపాటి పిలువునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు, పలువురు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవం

## అంకురార్పణతో ఘనంగా ఆరంభం - భారీగా తరలి వస్తున్న భక్తగణం - శివ నామస్మరణతో మార్మోగుతున్న నల్లమల



**ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠమైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం-ఫిబ్రవరి 19 న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు.. అంటే మొత్తం 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. శ్రీశైలం ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో పెయింటింగ్లతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైతం లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలివస్తారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, వసతి, వైద్యం, శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. మినరల్ వాటర్ ప్లాంట్లు, ప్రసాదం తదితర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేశారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంలో గురువారం ఉదయం నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారం ఉదయం విశేష పూజలతో మొదలయ్యాయి. ఉదయం 9.30 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ చేసిన తరువాత ఉత్సవాల ఆరంభ సూచకంగా అర్చకస్వాములు విశేష పూజలు నిర్వహించారు. తరువాత పుణ్యాహవాచనం, శివసంకల్పం, చండీశ్వర పూజ, ఋత్విగ్వరణం, 11 గంటల నుంచి అఖండ స్థపన, వాస్తు పూజ, వాస్తుహోమం, పంచావరణార్చన, మండపారాధన, రుద్ర కలశస్థాపన జరిగాయి.శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు నవాహ్నిక దీక్షతో మొత్తం పదకొండు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహిస్తారు.

### ఆర్జిత సేవల రద్దు..

బ్రహ్మోత్సవాల సమయంలో అన్ని ఆర్జిత సేవలను నిలుపుదల చేశారు. శ్రీశైలం మహాక్షేత్రంలో బుధవారం నుంచి మార్చి ఒకటో తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రముఖులకు 4 విడతలుగా బ్రేక్ దర్శనం కల్పిస్తారు. ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు, పాదయాత్రికులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

### భక్తుల కోసం

ఉత్సవాలలో రోజుకు కోటి 35 లక్షల లీటర్ల నీటిని భక్తులు కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. టూరిస్ట్ బస్టాండు, శివదీక్ష శిబిరాలు, ఆలయ ముందు భాగంలో భక్తులు విశ్రాంతి కోసం భారీ షెడ్లు, షామియానలు ఏర్పాటు చేసారు. పలు చోట్ల వైద్య శిబిరాలు, ఆలయ పరిసరాలలో అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచుతామని ఆలయ ఈవో శ్రీనివాసరావు అన్నారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టవలసిన పనులపై ఇప్పటికే రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్ అనిత బీసీ జనార్దన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బృందం పర్యటించి దేవస్థానం జిల్లా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. అలానే జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ ఆది రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈవో శ్రీనివాసరావు సంయుక్తంగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

### ఏపీ సిఎంకు ఆహ్వానం



బ్రహ్మోత్సవాలకు రావాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ను శ్రీశైలం దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. సీఎంను ఆయన నివాసంలో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం సీఎంను శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సీఎంను కలిసిన వారిలో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ఉన్నారు.

### భారీ ఏర్పాట్లు

శ్రీశైలంలో నేటినుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సుమారు 8 లక్షల పైన 11 రోజులపాటు భక్తులు వస్తారని ఈవో శ్రీనివాసరావు అంచనా వేశారు. అందులో భాగంగా నేటి నుంచి 1 వరకు ఆర్జిత సేవలు నిలుపుదల చేసి భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు మాత్రమే రేపటి నుండి మార్చి 23 వరకు ఉచిత స్పర్శదర్శనం కల్పిస్తున్నామని అలానే మలధారణ కలిగిన శివస్వాములకు చంద్రావతీ కల్యాణ మండపం ద్వారా ప్రత్యేక దర్శన క్యూలైన్ ఏర్పాటు చేశామననారు. ముఖ్యంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్షేత్ర పరిధిలో పలు చోట్ల 39 ఎకరాలలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. శివరాత్రికి విచ్చేసే భక్తులకు 35 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేశారు.. పాతాళగంగలో గంగ మెట్ల వద్ద అలానే రాజుల సత్రం వద్ద భక్తుల స్నానానికి షవర్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి వసతి గృహాలకు భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా 10 ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

### స్వామికి ప్రత్యేక వస్త్రాలు

67 సంవత్సరాల పృథ్వి వెంకటేశ్వరులు, చీరాల మండలంలోని దేవంగర్ పురి దగ్గరలోని హస్తినాపురం నివాసి అయిన చేనేత కార్మికుడు 27 రాత్రి జరిగే శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవం సందర్భంగా శివుడిని అలంకరించేందుకు సిద్ధపడుతున్నారు. గత 45 ఏళ్ళుగా వీరే బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవానికి స్వామివారిని వీరే అలంకరిస్తున్నారు. వీరి వంశస్థులు 3 తరాలుగా స్వామివారికి అలంకరణ చేస్తున్నారు. వీరి తాతగారు కందస్వామి, తండ్రి సుబ్బారావు మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని కొద్ది నెలల ముందుగానే అడవులలో ప్రయాణిస్తూ తాము నేసిన బట్టలను తీసుకుని శ్రీశైలం చేరుకునేవారని వెంకటేశ్వరులు తెలిపారు. ప్రస్తుతం తన కుమారుడి సహాయంతో మల్లన్నను, తొమ్మిది నందులను లింగోద్భవ కాలం అయిన రాత్రి 10-12 మహాశివరాత్రి రోజు అలంకరిస్తానని తెలిపారు. ఉత్సవాలు ముగిసిన తరువాత వెంకటేశ్వరులు స్వామికి అలంకరించిన వస్త్రాలను తీసివేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారే కాకుండా వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన భక్తులు ఈ వస్త్రాలను వేలంపాటలో సొంతం చేసుకుంటారు.

### ముఖ్య కార్యక్రమాలు ఇలా..

19న ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం సాయంత్రం ధ్వజారోహణ
20వ తేదీన భృంగివాహన సేవ
21వ తేదీన హంసవాహనసేవ.
22వ తేదీన మయూరవాహనసేవ
23వ తేదీన రావణవాహన సేవ
24వ తేదీన పుష్పపల్లకీ సేవ
25వ తేదీన గజవాహనసేవ
26 వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా ప్రభోత్సవం నందివాహనసేవ, రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పాగాలంకరణ, శ్రీ స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం 27న రథోత్సవం తెప్పోత్సవం 28న యాగ పూర్ణాహుతి, ధ్వజావరోహణ మార్చి 01 అశ్వవాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం

**బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాలు**

19న శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం
20న ద్వారకా తిరుమల
21న ఇంద్రకీలాద్రి విజయవాడ
22న ఉదయం కాణిపాకం
సాయంకాలం తిరుమల తిరుపతి దేవస్థానం
23న ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీ స్వామి అమ్మవార్లకు సీఎం చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

### ప్రత్యేక బస్సులు

పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు.దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక..తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది.రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది.శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది.నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు.ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది.టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హొటల్కు తీసుకెళ్తారు.శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు.

బి.వి.రమణ
94407 40015



### శివస్వాముల రాక



నల్లమల గిరులు శివనామస్మరణతో మార్మోగుతున్నాయి. దట్టమైన అడవిలో ఎత్తయిన కొండలెక్కి.. లోతైన లోయలు దాటి.. పక్షుల కిలకిలరావాలు వింటూ పచ్చని గొడుగు కింద పయనిస్తూ 40 కి.మీ నడకదారిలో భక్తులు ఇలా కైలాసం చేరుకొంటున్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో వేలాదిమంది శివమాలధారులు, సాధారణ భక్తులు ఈ మార్గంలో మల్లన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్తున్నారు. శ్రీస్వామివారి దర్శనానికి భక్తులు ఐదురోజుల ముందు నుంచే పాదయాత్రతో శ్రీశైలం తరలివస్తారు. వారికోసం శ్రీశైలానికి 10 కిలోమీటర్లు దూరంలోని కైలాశద్వారం, భీమునికొలను, హటకేశ్వరం మెట్ల మార్గంలో వచ్చే భక్తులు సేద తీరేందుకు భారీ షెడ్లు నిర్మించారు. తాగేందుకు మంచినీటి ట్యాంకర్లను సిద్ధం చేశారు. పాదయాత్రతో వచ్చే భక్తుల కోసం మట్టి రోడ్లను మరమ్మత్తులు చేసి రోడ్డుపొడువున గ్రావల్ పోసి ట్రాక్టర్లతో చదును చేయించారు. పలుసార్లు భక్తులు పాదయాత్రగా నడిచి వచ్చే బైర్లుటి, నాగులుటి వెంకటాపురం కైలాసద్వారం, భీముని కొలనను ఈవో శ్రీనివాసరావు అధికారులతో స్వయంగా వెళ్లి పర్యవేక్షించారు. శ్రీశైలం వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు.. అలాగే చంటి బిడ్డ తల్లులకు, వయవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలానే క్యూ లైన్ లో దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం ఈ సంవత్సరం 300 %ఎశ్రీ% వాటర్ బాటిల్ ని కూడా అందజేయనుంది. వాటితో పాటు అల్పాహారం పాలు బిస్కెట్లు అందించనున్నారు. దీంతోపాటు ఈ సంవత్సరం భక్తులకు 24 తేదీ నుంచి 27వ తేదీ వరకు ఉచితంగా లడ్డను ఇవ్వనున్నట్లు యువ శ్రీనివాసరావు తెలిపారు.

## సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా నితీశ్ రెడ్డి?

సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ గా నితీశ్రెడ్డి ని నియమించాలనే డిమాండ్ పెరుగుతోంది. కెప్టెన్ కమ్మిన్స్ గాయపడడంతో అతను పూర్తిగా కోలుకుంటాడో లేదో అనే అనుమానం ఉంది. అందుకే నితీశ్ని కెప్టెన్ చేయాలని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ మధ్య ఒక పెద్ద డిబెట్ నడుస్తోంది. మన తెలుగోడు నితీష్ కుమార్ రెడ్డి ఈ ఐపీఎల్లో కెప్టెన్గా మారే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కి గాయమవడంతో అతను ఈ సీజన్కు దూరమయ్యే అవకాశముంది. కమ్మిన్స్ గాయం కారణంగా ఇప్పటికే శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల్లో ఆడలేదు. పైగా, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత కూడా పూర్తిగా కోలుకుంటాడో లేదో అనే అనుమానం ఉంది. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకారం కమ్మిన్స్ గాయం ఇంకా పూర్తిగా మానలేదు. దీంతో అతను పీఎల్ఆ డతాడా? లేదా? అనే విషయంపై చర్చ నడుస్తోంది. కమ్మిన్స్ అందుబాటులో లేకుంటే, కొత్త కెప్టెన్ ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్. గతేడాది అద్భుతంగా రాణించిన నితీష్ కుమార్ రెడ్డి కి కెప్టెన్సీ ఇస్తే ఎలా ఉంటుందనే చర్చ నడుస్తోంది. నితీష్ ను అన్నివిధాల ప్రోత్సహించిన కమ్మిన్స్, ఈసారి అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించమని మేనేజ్మెంట్ను కోరుతాడా? అనేది చూడాలి. అటు చెన్నై సూపర్కింగ్స్కు ధోని స్థానంలో రుతురాజ్ గతంలోనే కెప్టెన్ అయ్యాడు. ఏదేమైనా, ఈ విషయం గురించి క్లారిటీ రావాలంటే, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాతే స్పష్టత వస్తుంది. అప్పటివరకు, సన్ రైజర్స్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూడాల్సిందే!



# దూసుకెళ్లిన గిల్..

### వన్డే ల్లో నంబర్ వన్ బ్యాటర్ గా రికార్డ్



దుబాయ్: ఇంగ్లాండ్ సిరీస్ లో అదరగొట్టిన భారత యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ మరో ఘనత సాధించాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్లో నంబర్ వన్గా నిలిచాడు. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న బాబర్ అజామ్ను దాటి గిల్ టాప్లోకి దూసుకెళ్లాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి కొద్ది సేపటి ముందు ఐసీసీ వన్డే ఫార్మాట్ లో తాజా ర్యాంకులను విడుదల చేసింది. ఇందులో 796 రేటింగ్ పాయింట్లతో గిల్ మొదటి స్థానానికి చేరుకోగా.. 773 పాయింట్లతో బాబర్ రెండో స్థానంలో ఉన్నాడు. టీమ్ఇండియా సారథి రోహిత్ శర్మ (761 పాయింట్లు) మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డేల్లో గిల్ టాప్ బ్యాటర్గా నిలవడం ఇది రెండోసారి. అంతకుముందు 2023లో వన్డే ప్రపంచకప్ జరుగుతున్న సమయంలోననూ బాబర్ను దాటి గిల్ నంబర్ వన్ స్థానానికి దూసుకెళ్లాడు. ఇటీవల స్వదేశంలో జరిగిన ఇంగ్లాండ్ సిరీస్లో గిల్ అదరగొట్టిన సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్లో ఒక శతకం, రెండు అర్ధసెంచరీలు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు.

**టాప్-4లో కుల్దీప్ యాదవ్.. :** ఇక, బౌలర్లలో శ్రీలంక ఆటగాడు మహీశ్ తీక్షణ నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు. అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ను దాటి అతడు ఈ రికార్డు సాధించాడు. నమీబియా ఆటగాడు బెర్నార్డ్ స్కోల్జ్ మూడో స్థానంలో ఉండగా.. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ (%ఖబశ్రీసవవజూ్ఖఝుజ%) నాలుగో స్థానం దక్కించుకున్నాడు.

## టీమిండియాను భయపెడుతోన్న డేంజరస్ జట్టు



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు ఇబ్బందులు మూడో మ్యాచ్ నుంచి ఎదురుకానున్నాయి. ఎందుకంటే, మూడో మ్యాచ్లో న్యూజిలాండ్ జట్టుతో తలపడేందుకు భారత జట్టు సిద్ధమైంది. ఐసీసీ ఈవెంట్లలో భారత జట్టుకు కివీస్ తలనొప్పిలా మారింది. ఎల్లప్పుడూ టీమిండియాపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బుధవారం, ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. చివరి ఎడిషన్ 2017 లో జరిగింది. ఇటువంటి పరిస్థితిలో, ఈ టోర్నమెంట్ చాలా కాలం తర్వాత తిరిగి వస్తోంది. ఈసారి భారత్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్లో ఉన్నాయి. ఫిబ్రవరి 23 ఆదివారం దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు జట్లు తలపడనున్నాయి. గత ఎడిషన్లో, భారత జట్టు తమ గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్కు చేరుకుంది. కానీ, చివరికి పాకిస్తాన్ చేతిలో ఓడిపోయింది.మరోవైపు, న్యూజిలాండ్ తమ గ్రూప్లో చివరి స్థానంలో నిలిచింది. మూడు మ్యాచ్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది. అయితే, రాబోయే ఎడిషన్లో టోర్నమెంట్ గెలవడానికి భారత్, న్యూజిలాండ్ రెండూ ఫేవరెట్లలో ఉన్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారతదేశం సిద్ధమవుతుండగా, న్యూజిలాండ్ను చూసి టీం ఇండియా కాస్తంత భయపడుతోంది. ఇటీవల పాకిస్థాన్లో జరిగిన ముక్కోణపు సిరీస్లోని తొలి మ్యాచ్లో న్యూజిలాండ్ 78 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్ను ఓడించింది. తదుపరి మ్యాచ్లో దక్షిణాఫ్రికాపై 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో సులభంగా ఓడించింది. చివరికి పాకిస్తాన్పై ఫైనల్ మ్యాచ్ను కూడా గెలుచుకుంది.

# 12వేల మంది పోలీసులతో టైట్ సెక్యూరిటీ




### 9 ఛార్టడ్ ఫ్లైట్స్ - ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పిసిబి స్పెషల్ అరేంజ్మెంట్స్!

### అపవాదును తొలగించేందుకే చర్యలంటున్న క్రీడాభిమానులు

పాకిస్థాన్ వేదికగా సుమారు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. 1996 వన్డే ప్రపంచ కప్నకు చివరిసారిగా పాక్ హెూస్ట్గా వ్యవహరించింది. ఇప్పుడు మళ్లీ ఈ సారి ఆతిథ్యం ఇస్తోంది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ ట్రోఫీ నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు ఉ ఒడకూడదనే ఉద్దేశంతో పెద్దఎత్తున భద్రతా ఏర్పాట్లను చేస్తోంది. సెక్యూరిటీకి సంబంధించి తమపై ఉన్న అపవాదును తొలగించేందుకు పీసీబీ నడుం బిగించినట్లు అక్కడి మీడియా తాజాగా వెల్లడించింది. మరోవైపు లాహెూర్, రావల్పిండి మైదానాల్లో జరగనున్న మ్యాచ్ల కోసం సుమారు 12వేల మందికి పైగా పోలీసులను మోహరించినట్లు సమాచారం. ఇందులో 18 మంది సీనియర్ ఆఫీసర్లు, 54 మంది డీఎస్పీలు, 135 మంది ఇన్స్పెక్టర్లు, అలాగే 1200 మంది సబార్డినేట్లు, 10,556 మంది కానిస్టేబుళ్లు ఉన్నారట.వారితో పాటు 200 మంది వరకు మహిళా పోలీసులను కూడా కేటాయించారు. లాహెూర్లో గ్రూప్ స్టేజ్లో ఫిబ్రవరి 22, 26, 28న మూడు మ్యాచ్లు జరగనున్నాయి. మార్చి 5న రెండో సెమీస్కు లాహెూర్ వేదిక. ఇక్కడే దాదాపు 8వేలకు పైగా సెక్యూరిటీ సిబ్బందిని కేటాయించినట్లు పలు వార్తలు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి.

ఇదిలా ఉండగా, రావల్పిండిలో మరో నాలుగు వేల మందికి పైగా పోలీసులను మోహరించనుంది పీసీబీ. తొలి మ్యాచ్కు వేదికైన కరాచీలోనూ పెద్దఎత్తున సెక్యూరిటీని పీసీబీ పెట్టింది. ఇక్కడా గ్రూప్ స్టేజ్లో మూడు మ్యాచ్లు జరుగుతాయి.

ఓ వైపు మైదానాల్లో భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న పాక్ క్రికెట్ బోర్డు, మరోవైపు టీమ్స్, ఫ్యాన్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాకిస్థాన్ అంతర్జాతీయ ఎయిర్లైన్స్ ఆధ్వర్యంలో 9 ప్రత్యేకమైన చార్టర్డ్ ఫ్లైట్లను కూడా కేటాయించింది. కరాచీ, ఇస్లామాబాద్, లాహెూర్ మధ్య ఈ ప్రయాణాలు జరగనున్నాయని తెలుస్తోంది.

ఇక కరాచీ స్టేడియం వేదికగా తొలి మ్యాచ్లో పాకిస్థాన్- న్యూజిలాండ్ తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో టాస్ నెగ్గిన పాక్ బౌలింగ్ ఎంచుకుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ : 8-8-8 ఫార్ములా

క్రికెట్ లవర్స్ను ఉర్రూతలూగించేందుకు ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చేసింది. ఇప్పటివరకు టెస్టులు, టీ20లను ఆస్వాదించిన అభిమానులను వన్డే ఫార్మాట్తో ఎంటర్టైన్ చేసేందుకు ఈ మెగా టోర్నీ సిద్ధమైంది. బుధవారమే ఈ టోర్నీ ప్రారంభం కానుంది. కరాచీ స్టేడియం వేదికగా తొలి మ్యాచ్లో పాకిస్థాన్- న్యూజిలాండ్ తలపడేందుకు సిద్ధమయ్యాయి. అయితే ఈసారి టోర్నీకి ఓ ప్రత్యేకత ఉంది. అదేంటంటే?




1998లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. అప్పట్నుంచి 2000, 2002, 2004, 2006, 2009, 2013, 2017 అలా ఇప్పటివరకు ఈ టోర్నమెంట్ 8సార్లు జరిగింది. ఇందులో భారత్ 2002 (శ్రీలంకతో సంయుక్తంగా), 2013లో ఛాంపియన్గా నిలిచింది

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ దాదాపు 8 ఏళ్ల తర్వాత అభిమానులను అలరించేందుకు వచ్చింది. చివరిసారిగా 2017లో టోర్నీ జరిగింది. ఆ ఎడిషన్లో పాక్ టైటిల్ నెగ్గింది. ఇక దాదాపు దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ టోర్నీ జరుగుతోంది

కాగా, ఈ తొమ్మిదో ఎడిషన్లో టైటిల్ కోసం ఇప్పుడు టాప్- 8 జట్లు బరిలోకి దిగాయి. ఎనిమిది జట్లు నాలుగేసి చొప్పున రెండు గ్రూప్లుగా విడిపోతాయి. ఆ గ్రూప్లోని ఒక్కో జట్టు మిగతా టీమ్లతో ఒక్కో మ్యాచ్ మాత్రమే ఆడతాయి.

**మరికొన్ని విశేషాలు :** విరాట్, రోహిత్కిదే ఆఖరుదా? : టీమ్ఇండియా సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ఇదే చివరి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అవుతుందని పలువురు భావిస్తున్నారు. ఈ సీనియర్లిద్దరూ 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో ఉండకపోవచ్చు!

ఇప్పటికే టీ20 ప్రపంచకప్ గెలిచాక పొట్టి ఫార్మాట్కు వీడ్కోలు పలికిన వీళ్లు, ఇప్పుడు ఈ ట్రోఫీని నెగ్గాక వన్డేలకూ గుడ్బై చెప్పేస్తారనేది క్రికెట్ వర్గాల్లో చర్చ.

**వాళ్లకు తొలిసారి :** వన్డే ప్రపంచకప్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన అఫ్గానిస్థాన్కు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశం దక్కింది. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అఫ్గాన్ పాల్గొనడం ఇదే తొలిసారి. గ్రూప్ %దీ%లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాతో పాటు అఫ్గాన్ ఉంది. శ్రీలంక, వెస్టిండీస్ జట్లు అర్హత సాధించలేకపోయాయి.

# నేటి నుంచే మన ఆట!

### బ్యాటింగ్ ధీమా.. బౌలింగ్ బెంగ.

### గురువారం తొలి పోరులో తలపడనున్న టీమ్ ఇండియా

గత వన్డే ప్రపంచకప్ తర్వాత టీమ్ఇండియా టెస్టులు, టీ20లకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఫలితంగా పొట్టి కప్పు అలవోకగా సొంతం చేసుకుంది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. ఈనెల 20 నుంచి మన మ్యాచ్లు మొదలవుతున్నాయి. మరి ఈ టోర్నీకి భారత్ తన అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకుందా? ఇది ఛాంపియన్స్ ట్రోఫీ విన్నింగ్ టీమేనా?

**బ్యాటింగ్ బాధే లేదు!**

రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు వన్డే ప్రపంచకప్ ఫైనల్కు అప్రతిహతంగా చేరిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్లో తుది పోరు మినహా ఆ టోర్నీలో వరుసగా పది మ్యాచుల్లో టీమ్ఇండియా గెలిచింది. అయితే ఆ తర్వాత టెస్టులు, టీ20లు ఎక్కువగా ఆడింది. రోహిత్, విరాట్ కోహ్లీ తిరిగి ఫామ్లోకి రావడం ఛాంపియన్స్ ట్రోఫీ కి ముందు భారత్కు చాలా పెద్ద గుడ్ న్యూస్. ఇంగ్లండ్తో రెండో వన్డేలో హిట్ మ్యాన్ సెంచరీ కొట్టగా.. విరాట్ కోహ్లీ మూడో మ్యాచ్లో అర్ధశతకం చేశాడు. అటు వైస్ కెప్టెన్ శుభ్మన్ గిల్ కూడా నిలకడగా సత్తా చూపించాడు. శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య కూడా మంచి టచ్లోకి వచ్చారు. ఇంగ్లండ్తో సిరీస్ ముందువరకు మిడిలార్డర్లో ఎవరు భరోసా ఇస్తారనే దానికి సరైన సమాధానం వచ్చింది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ సాధికారికంగా పరుగులు రాబట్టడం మనం చూశాం. ఇక అక్షర్ పటేల్ కూడా ప్రమోషన్తో ఐదో స్థానంలో ముందుకొచ్చాడు. అక్కడా అదరగొట్టాడు. కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో వచ్చి కాస్త ఇబ్బందిపడినా.. అప్పటికే జట్టు విజయం ఖరారవడంతో పెద్దగా ప్రభావం చూపించలేదు. మళ్లీ ఐదో స్థానంలోకి వచ్చి అతడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. గంభీర్ మాత్రం తాను లెఫ్ట్ - రైట్ కాంబినేషన్ వైపే ఉంటానని స్పష్టంచేసినట్లు వార్తలు వచ్చాయి. లోయర్ ఆర్డర్లో ఎలానూ హార్దిక్, రవీంద్ర జడేజాతో బ్యాటింగ్ లైనప్ దుర్భేద్యంగా మారింది. ఈ లెక్కన బ్యాటింగ్ విషయంలో ఎలాంటి డౌటూ అక్కర్లేదు.

**ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఇదే..**

**బౌలింగ్తోనే బెంగ**

ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పెద్ద షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా లేకుండానే భారత్ బరిలోకి దిగాల్సిన పరిస్థితి ఎదురైంది. గత ఆస్ట్రేలియా పర్యటన చివర్లో వెన్నునొప్పి కారణంగా తీవ్రంగా ఇబ్బందిపడటమే దీనికి కారణం. అప్పట్నుంచి విశ్రాంతి తీసుకున్నప్పటికీ.. బౌలింగ్ వేసేంత ఫిట్నెస్ సాధించలేకపోయాడు. అతడి విషయంలో రిస్క్ తీసుకోని మేనేజ్మెంట్ అతడిని తప్పించి యువ పేసర్ హర్షిత్ రాణా ను తీసుకుంది. ఇంగ్లండ్ పైనే వన్డే అరంగేట్రం చేసిన హర్షిత్ నాణ్యమైన బౌలింగ్తో ఆకట్టుకున్నాడు. ఇక దుబాయ్ పిచ్ స్పిన్కు అనుకూలంగా ఉంటుందనే అంచనాతో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇచ్చింది. ఆడిన ఒక వన్డేలో గొప్ప ప్రభావం చూపించకపోయినా అతడిపై మాత్రం మేనేజ్మెంట్ నమ్మకం ఉంచింది.జట్టులో ఉన్న ఏకైక సీనియర్ పేసర్ మహ్మద్ షమీ గాయం నుంచి కోలుకొని ఇటీవల జట్టులోకి వచ్చాడు. అయితే ఇంకా అంత ప్రభావవంతంగా కనిపించడం లేదు. ఇంగ్లండ్తో వన్డే, టీ20 సిరీస్లో ఆడి ఫర్వాలేదనిపించాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో అనే భయం అభిమానుల్లో మొదలైంది. ఇంత పెద్ద టోర్నీలో అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా లాంటి ఇద్దరు అనుభవలేమి పేసర్లతో బరిలోకి దిగడం ఇబ్బందికరమే. ఇక రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఐదుగురు స్పిన్నర్లు ఎందుకు అనే ప్రశ్న ఎలాగూ ఉంది. ఒకరిని తగ్గించి మహ్మద్ సిరాజ్ను తీసుకెళ్లాల్సింది అనే వాదనలూ వినిపిస్తున్నాయి. అక్కడి మైదానాలకు తగ్గట్టుగా అదనపు పేసర్ ఉంటే బెటర్ అనేది విశ్లేషకుల మాట. ఈ లెక్కన బౌలింగ్ విభాగం విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నట్లే.





**గంభీర్కి తొలి టోర్నీ..** భారత క్రికెట్ జట్టుకు గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక.. జరుగుతున్న తొలి ఐసీసీ టోర్నీ ఇది. ఇప్పటివరకు జరిగిన ద్వైపాక్షిక సిరీసుల్లో అతడి కోచింగ్లో వచ్చిన కొన్ని ఓటములు అభిమానుల్ని కాస్త కలవరపెట్టినా.. ఐసీసీ టోర్నీలో ఇబ్బందికర ఫలితం వస్తే ప్రశ్నించే నోళ్లు, ఎత్తి చూపే వేళ్లు పెరుగుతాయి. కాబట్టి గంభీర్ కూడా ఈ విషయంలో సీరియస్గా ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇలాంటి సవాళ్లు గంభీర్కి చాలా ఇష్టం కూడానూ.



సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025



# చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మణివర్మ రక్తదానం

తెలుగు చిత్రపరిశ్రమలో ఎవరెస్ట్ శిఖరం మెగాస్టార్ చిరంజీవి. వెండితెరపై నటనతో పాటు డాన్సులతోనూ అలరించే ఆయన చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించి తన అభిమానుల సహకారంతో ఎనలేని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. చిరంజీవి మానస పుత్రిక అయిన చిరంజీవి బ్లడ్



బ్యాంక్‌లో అభిమానులు, సినీ సెలబ్రిటీలు ఎందరో రక్తదానం చేస్తుంటారు. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి కావటం విశేషం. 'రక్తదానం 'తో లక్షలాది ఆపన్నుల ప్రాణాలు నిల పాలన్న చిరంజీవి ఆశయాన్ని తమ సంకల్పాన్ని భావించి రక్తదానం చేసిన అభిమానులెందరో.. వారిలో తన స్వరాలతో ప్రేక్షకుల్ని మైమరపించే స్వరబ్రహ్మ 'మణిశర్మ' ఒకరు. చిరంజీవి పిలుపును కర్తవ్యంగా భావించి నేడు ఈ మహత్కార్యంలో భాగమై రక్తదానం చేసిన మణిశర్మ మరెందరికో స్ఫూర్తిగా నిలిచారు. పాటలకు స్వరాలు కూర్చడమే కాదు.. మానవత్వానికి చిరునామాగా నిలవడమూ తెలుసునని నిరూపించారు మణిశర్మ.

## "సంతాన ప్రాప్తిరస్తు" నుంచి అభినవ్ గోమటం సాఫ్ట్ వేర్ ఇంజినీర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి అభినవ్ గోమటం నటించిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా మాట్రిమోని ప్రొఫైల్స్ ఉన్న ఫ్రస్టేటెడ్ అన్ మారీడ్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుబ్బు పాత్రలో అభినవ్ గోమటం ప్రేక్షకుల్ని నవ్వించబోతున్నారు. సుబ్బు ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో కామెడీ పండించిందో థియేటర్స్‌లో చూడాల్సిందే. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



## 'స్వప్నాల నావ'... 'సిరివెన్నెల' కి గొప్ప ట్రిబ్యూట్

మనసంతా నువ్వే, నేనున్నాను వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకులు డా. వి.ఎన్.ఆదిత్య లేటెస్ట్ గా 'స్వప్నాల నావ' అనే యూట్యూబ్ మ్యూజిక్ వీడియో రూపొందించారు. డల్లాస్ కి చెందిన ప్రవాసాంధ్రుడు, ప్రముఖ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయినటువంటి శ్రీ గోపీకృష్ణ కొటారు గారు 'శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్‌టైన్మెంట్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి తొలి ప్రయత్నంగా 'స్వప్నాల నావ' మ్యూజిక్ వీడియోని నిర్మించారు. నిర్మాత గోపికృష్ణ కుమార్తె శ్రీజ కొటారు ఈ పాటను ఆలపించడమే కాకుండా నటించడం కూడా విశేషం. ఇక ఈ 'స్వప్నాల నావ' థీమ్ విషయానికి వస్తే, చదువులో ఒకసారి ఫెయిలయిన విద్యార్థినీ విద్యార్థులను మోటివేట్ చేసే పాట ఇది.. దివంగత స్టార్ లిరిసిస్ట్ అయినటువంటి సిరివెన్నెల సీతారామ శాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా దీనిని మలిచారు. ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు పార్థసారథి నేమాని సంగీత దర్శకత్వంలో యశ్వంత్ ఆలూరు ఈ పాటకి సాహిత్యం సమకూర్చారు. 'సిరివెన్నెల సీతారామశాస్త్రి' అంటే దర్శకులు డా. వీ.ఎన్.ఆదిత్యకి, నిర్మాత గోపీకి, సంగీత దర్శకుడు పార్థసారథి నేమానికి, గీతరచయిత యశ్వంత్ ఆలూరుకి ఎంతో అభిమానం. వీ.ఎన్.ఆదిత్య సూపర్ హిట్ సినిమా 'మనసంతా నువ్వే'లో కూడా సిరివెన్నెల సింగిల్ కార్డ్ పాటలు రాయడమే కాకుండా, ఈనాటికీ గుర్తుండిపోయే ఓ మంచి పాత్రని కూడా చేశారు. ఇప్పుడు 'స్వప్నాల నావ' తో సిరివెన్నెల గొప్పతనాన్ని, ఆయనపై ఉన్న అభిమానాన్ని గొప్పగా చాటి చెప్పారు ఈ టీమ్. అందుకే ప్రేక్షకుల నుండి 'స్వప్నాల నావ' కి విశేషాదరణ లభిస్తోంది.



## 'మజాకా' ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ 'పగిలి' సాంగ్

శ్రీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ 'మజాకా' హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్, సాంగ్స్‌కు ట్రెమం డస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ ల కొలాబరేషన్ లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్,అన్షు కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'మజాకా' సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ /ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైన్మెంట్ వుంది, హెల్తీ కామెడీ, ఎంటర్టైన్మెంట్ చాలా బావుందని సెన్సార్ సభ్యులు మూవీ టీమ్ కి వారి రెస్పాన్స్ ని తెలియజేశారు. మేకర్స్ ఈ సినిమా నుంచి 'పగిలి' సాంగ్ ని రిలీజ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈ పాటని మాస్ డ్యాన్స్ నెంబర్ గా కంపోజ్ చేశారు. మహాలింగం, సాహితీ చాగంటి, ప్రభ పవర్ ఫుల్ వోకల్స్ పాడిన ఈ సాంగ్ కు కాసర్ల శ్యామ్, ప్రసన్న కుమార్ బెజవాడ అందించిన లిరిక్స్ మాస్ ని మరింత ఎలివేట్ చేశాయి.



# 'ఓదెల 2' టీజర్ కాశీ మహా కుంభమేళాలో లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి మధు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. ఓదెల2 మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ తో వచ్చారు. ఈ సినిమా టీజర్ ఫిబ్రవరి 22న కాశీ మహా కుంభమేళాలో లాంచ్ చేయనున్నారు. కాశీ మహా కుంభమేళాలో లాంచ్ కానున్న మొట్టమొదటి టీజర్ 'ఓదెల 2' కావడం విశేషం. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కుంభమేళా బ్యాక్ డ్రాప్ లో నాగసాధు గా కనిపించిన తమన్నా లుక్ డివైన్ వైబ్ తో పవర్ ఫుల్ గా వుంది. ఈ చిత్రం కోసం ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్ ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్వాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వబోతోంది.



## "దిల్ రూబా" ఆకట్టుకుంటుంది 'హే జింగిలి..' పాట



హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ ఢిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో జరిగిన ఈవెంట్ లో "దిల్ రూబా" సెకండ్ సింగిల్ 'హే జింగిలి..' రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – "దిల్ రూబా" మూవీ చేసినందుకు చాలా గర్వంగా హ్యాపీగా ఫీలవుతున్నాను. ఇంటెన్స్ మ్యూజికల్ లవ్ స్టోరీగా "దిల్ రూబా" మీ అందరినీ ఆకట్టుకుంటుంది. సారెగమా వాళ్లు ఫస్ట్‌టైమ్ ఈ మూవీతో టాలీవుడ్‌లోకి వస్తున్నారు. ప్రొడ్యూసర్ రవి, డైరెక్టర్ విశ్వకరుణ్ మూడేళ్లుగా ఈ ప్రాజెక్ట్ కోసం కష్టపడ్డారు. వాళ్ల కోసమైనా ఈ మూవీ తప్పకుండా సక్సెస్ కావాలి. వాలెంటైన్స్ డే సందర్భంగా "దిల్ రూబా" రిలీజ్ చేయాలని అనుకున్నాం.అయితే కంగారుగా మూవీని రిలీజ్ చేయడం ఎందుకని ఆగాం. సంక్రాంతి సినిమాలు కంప్లీట్ అయ్యాక, కంటెంట్ ను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని, ప్రమోషన్ ప్లాన్ చేసుకుని మార్చి 14న హోలీ పండుగ రోజు రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యాం. హోలీ మంచి డేట్. ప్రొడ్యూసర్స్ సపోర్ట్ వల్ల ఎలాంటి తొందరపాటు లేకుండా మూవీని రిలీజ్ చేయగలుగుతున్నాం. రుక్సర్ ఈవెంట్‌కు వచ్చింది. తనతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. హే జింగిలి పాటలో మా పెయిర్ బాగుంటుంది. భాస్కరభట్ల నన్ను బ్రదర్ లా చూసుకుంటారు. ఎస్ఆర్ కల్యాణమండపం సినిమా నుంచి మేము కలిసి ట్రావెల్ చేస్తున్నాం. నా మూవీకి పాట రాసేప్పుడు ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. ఆయనకు పాట వెళ్తుందంటే నేను నిశ్చింతగా ఉంటాను. సామ్ సీఎస్ "దిల్ రూబా"కు బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. అగ్గిపుల్లె ఛాట్ బస్టర్ అయ్యింది. హే జింగిలి పాటకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే థర్డ్ సింగిల్ రిలీజ్ చేయబోతున్నాం అన్నారు.

## 'మజాకా'లో ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ చేశాను



శ్రీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ సినిమా చేయడానికి మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

ప్రసన్న ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషేంట్ గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్ కి కథ లో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను.

**సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే ?**

సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ కి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లా డుతూ.. 'చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్ లో అలాంటి సీన్ చూడాలేదు'అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్ లో అందరూ ఎనర్జిటిక్‌గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్ లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది.

**త్రినాథ్ రావు సినిమాలు ఎంటర్టైనింగ్ గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?**

ఫుల్ ఎంటర్ టైనింగ్‌గా వుండబోతోంది. లాట్స్ అఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?**

ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్ గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్ తో తన రిలేషన్ షిప్ ?.. ఇలా చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. నా క్యారెక్టర్ ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ లో కనిపిస్తా. ఆడియన్స్ కి నచ్చుతుందనే నమ్మకం వుంది.

**సందీప్ కిషన్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సందీప్ చాలా పాజిటివ్ పర్శన్. లవ్లీ కోస్టార్. చాలా ఎనర్జిటిక్ గా వుంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

**అన్షుతో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

తను చాలా పాజిటివ్ పర్శన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కం బ్యాక్ గురించి నేనూ ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాను.

## 'బాపు' ట్రైలర్ చూడాలనే క్యూరియాసిటీ క్రియేట్ చేసింది -నాగ్ అశ్విన్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్ లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్ కామెడీ-డ్రామా 'బాపు'. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఫెబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్



డైరెక్టర్స్ నాగ్ అశ్విన్, చందూ మొండేటి, బుచ్చిబాబు సాన, హీరో సత్యదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నాగ్ అశ్విన్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. బాపు మూవీ టీంకి థాంక్ యూ. బాపు ట్రైలర్ చూశాను. ట్రైలర్ చివర్లో ఓ డోర్ దగ్గర ఫ్యామిలీ అంతా చూస్తూ వుంటుంది. అసలు ఏం చూస్తున్నారనే క్యూరియాసిటీ కలిగింది. ట్రైలర్ చాలా బాగా కట్ చేశారు. ఇది చాలా మంచి సినిమా అవుతుందనే నమ్మకం వుంది. సినిమా టాక్ బావుంటే మన తెలుగు ఆడియన్స్ సెకండ్ డే నుంచి హౌస్ ఫుల్ చేస్తారు. ఈ సినిమాకి అన్నీ గుడ్ వైబ్స్ వున్నాయి. మ్యూజిక్, స్టార్ కాస్ట్ అంతా ఇంప్రెసివ్ గా వుంది. మణి స్క్రీన్ మీద ఇంటెన్స్ గా ఉంటాడు. బ్రహ్మాజీ గురించి చెప్పాల్సిన అవసరం లేదు.

## 'జాట్' డబ్బింగ్ ప్రారంభం

బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ "జాట్" విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ



సినిమా డబ్బింగ్ ని ప్రారంభించారు మేకర్స్. ఇప్పటికే జాట్ టీజర్ అందరినీ ఆకట్టుకొని సినిమా మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా వుండబోతోందని హామీ ఇచ్చింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. "జాట్" చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఆడియన్స్ అడ్రినలిన్ రష్ తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే 'జాట్' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**